www.suryaa.com
విలేకరులు కావలెను
ఖమ్మం జిల్లాలో..
సత్తుపల్లి ఆర్సీ, వేంసూర్, తల్లాడ, ఖమ్మం రూరల్, మధిర రూరల్, వైరా టౌన్
ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :
సూర్య సత్యనారాయణ పి, ఖమ్మం సూర్య బ్యూరో, సెల్ : 91820 39525

సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com




మంగళవారం 1, అక్టోబర్ 2024 8 పేజీలు

# ధాన్యం సేకరణ ప్రక్రియను సమగ్ర ప్రణాళికతో చేపట్టండి




**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)- వానాకాలం ధాన్యం కొనుగోలుకు ముందస్తుగా కార్యాచరణ రూపొందించుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం పౌర సరఫరాలు, సహకార శాఖ, డిఆర్డీఏ, మార్కెటింగ్, జిసిసి, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పంట సాగుచేసిన రైతులు ఏ దశలోనూ ఇబ్బందులకు గురికాకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ చేయాలన్నారు. తరుగు, కడ్తా పేరుతో రైతులు నష్టపోకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పూర్తిస్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. 2వ పేజీలో...



## లాబ్ టెక్నీషియన్ సస్పెండ్...

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : పెనుబల్లి ఏరియా వైద్యశాలలోని ఔట్సోర్సింగ్ లాబ్ టెక్నీషియన్ ప్రతిభ ను విధుల నుండి తొలగిస్తున్నట్లు డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. సెప్టెంబర్ 27 న జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఇన్ పేషంట్లు కు రక్తపరీక్షకు ప్రవేటు లాబ్ లకు పంపుతున్నారని పేషెంట్లు పిర్యాదు చేశారు. డిసిహెచ్ఎస్ కు అదనపు కలెక్టర్ సిఫార్సు చేశారు. పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్ ల్యాబ్ టెక్నీషియన్ ప్రతిభకు విధుల నుండి బహిష్కరించిన పత్రాన్ని ఆమెకు అందించారు.




## పేద ప్రజలకు వందేళ్లుగా ఎర్ర జెండానే భరోసా

- కొత్తగూడెం నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసుకుందాం
- గ్రామాల్లో కనీస మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- పాల్వంచ మండలంలో సిపిఐకి తిరుగులేదు
- ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ ఏకైక అజెండా
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా
- ఉమ్మడి ఉల్వనూర్ పంచాయతీ నుంచి 100కుటుంబాలు సిపిఐలో చేరిక

పాల్వంచరూరల్,సూర్య (మేజర్ న్యూస్)- కార్మికులకు, కర్షకులకు, పేదవర్గాల ఎర్ర జెండానే భరోసాగా నిలుస్తోందని, వందేళ్లుగా ప్రజలపక్షం వహిస్తూ బలమైన రాజకీయ శక్తిగా సిపిఐ నిలబడిందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు. మండల పరిధిలోని ఉమ్మడి ఉల్వనూర్ గ్రామపంచాయతి పరిధిలోని ఉల్వనూర్ ఎస్సీ కాలనీ, నరసింహసాగర్ ప్రాంతాలలో సోమవారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశం సందర్భంగా ఉల్వనూర్ ఎస్సీ కాలనీ శెట్టి ప్రసాద్, అమృతారావు, మెరుగు రాయలమ్మ, సుగుణ, నరసింహసాగర్ వజ్జా వాసు కాలం ఎర్రయ్య నరసింహారావు రమణమ్మ కోరం లక్ష్మి తదితరుల నేతృత్వంలో వివిధ గ్రామాల నుంచి 100 కుటుంబాలు కూనంనేని, సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. 2లో...




## కారులో తరలిస్తున్న అక్రమ గంజాయిని పట్టుకున్న ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- ఒక షిఫ్ట్ డిజైర్ కారులో అక్రమంగా తరలిస్తున్న 138 కేజీల గంజాయిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు మంగళవారం పట్టుకున్నారు.
2వ పేజీలో...

# పేద ప్రజలకు వందేళ్లుగా ఎర్ర జెండానే భరోసా

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ గడిచిన తొమ్మిది నెలల కాలంలో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధి లక్ష్యంతో అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. ప్రజలు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి శాశ్వత పరిష్కారంకోసం కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రజల మౌలిక అవసరాలైన త్రాగు నీరు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం, మెరుగైన ప్రభుత్వ వైద్యం కల్పించేందుకు ఇప్పటికే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఇప్పటికే గెలుపుఫలాలు ప్రజల దరిచేర్చామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామన్నారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు ప్రజాసంఘాల్లో బాధ్యతలు చేపట్టి పార్టీ విస్తరణకు కృషిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి



పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డీ సుధాకర్, నాయకులు ఇట్టి వెంకట్రావు, మన్నెం వెంకన్న, శనగరపు శ్రీనివాస్ రావు, కోటి నాగేశ్వరరావు, వేములపల్లి శ్రీను, మాజీ ఎంపీటీసీ దారా శ్రీను, వైఎస్ గిరి, జకరయ్య, సత్యనారాయణ, అప్పారావు,ఎస్ కే లాల్ పాషా, ఆదినారాయణ, మాజీ ఎంపీటీసీ ఉంద్రాతి రవి, ఎస్ కే కసీం, వీరాస్వామి, గురుమూర్తి, నారాయణ, మాజీ సర్పంచ్ కల్తీ రమేష్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డూని కల్తీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి





విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) –** తిరుపతి లడ్డూని కల్తీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలంటూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పాల్వంచలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామివారి పవిత్ర క్షేత్రం తిరుమలలో ఇటీవలికాలంలో హిందువులు పరమ పవిత్రంగా భావించే తిరుపతి లడ్డూలో ఉద్దేశపూర్వకంగా ఆవుకొవ్వు, పందికొవ్వు, చేపనూనెలను కలిపి లడ్డూను కల్తీ చేసి కోట్లాది మంది హిందువుల మనోభావాలను దెబ్బ తీయడం జరిగింది. ఈ విషయాన్ని విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా పరిగణిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా కి పిలుపునివ్వడం జరిగింది, విశ్వహిందూ పరిషత్ జిల్లా కమిటీ పిలుపు మేరకు జిల్లా లోని వివిధ మండలాల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకున్న విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, మాతృశక్తి, దుర్గావాహిని, ధర్మప్రసార్, సామాజిక సమరసతా, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకుని తిరుపతి లడ్డూని అపవిత్రం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలంటూ ధర్నా చౌక్ వద్ద ఆందోన నిర్వహించి, ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం ముందుక చేరుకుని తిరుపతి లడ్డూని కల్తీ చేసిన దోషులను శిక్షించాలంటూ, దేవాదాయ శాఖ ను రద్దు చెయ్యాలంటూ, దేవాలయాలను ధర్మిక బోర్డ్ కు అప్పజెప్పాలంటూ, దేవాలయాలలో అన్యమత ఉద్యోగులను తొలగించాలంటూ.. ధర్నా నిర్వహించడం జరిగింది, అనంతరం జిల్లా కలెక్టర్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర మందిర అర్చక పురోహిత్ సహ ప్రముఖ్ వోరుగంటి సురేష్ కుమార్, విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు, విభాగ్ బజరంగ్దళ్ సంయోజక్ రాము లోనియా, జిల్లా అధ్యక్షులు చిలుకూరి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు రామాయణం శర్మ, జిల్లా ఉపాధ్యక్షులు దారా రమేష్, జిల్లా కార్యదర్శి గంగాధరి సీత, జిల్లా సహ కార్యదర్శి భూక్యా రమేష్, జిల్లా సంఘటన కార్యదర్శి చిట్టెంశెట్టి లక్ష్మయ్య, జిల్లా ధర్మాచార్య సంపర్క్ ప్రముఖ్ వింజమూరి మురళీకృష్ణ, జిల్లా బజరంగ్దళ్ సంయోజక్ చింటేశ్వర్, జిల్లా బజరంగ్దళ్ సహ సంయోజక్ కొమ్ము నరేష్, జిల్లా బజరంగ్దళ్ సహ సంయోజక్ కూసన సాగర్, బజరంగ్దళ్ జిల్లా సాప్తాహిక్ ప్రముఖ్ శ్రీరామోజు మధుసూదన చారి, జిల్లా మాతృశక్తి సంయోజిక శ్రీమంతుల పార్వతమ్మ, జిల్లా ధర్మప్రసార్ ప్రముఖ్ రాయల చందర్ రావు, జిల్లా ధర్మప్రసార్ సహ ప్రముఖ్ రామడుగు రామకృష్ణ, జిల్లా సామాజిక సమరసతా ప్రముఖ్ గొడ్ల రాజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండెబోయిన రామకృష్ణ, ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘ చాలక్ పిల్లి రాజేశ్వరరావు, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ పార్థసారథి, విశ్వహిందూ పరిషత్ పాల్వంచ ప్రఖండ కార్యదర్శి భూక్యా మోహన్, బజరంగ్దళ్ పాల్వంచ ప్రఖండ సంయోజక్ రామగిరి ప్రసాద్, బజరంగ్దళ్ పాల్వంచ ప్రఖండ సహ సంయోజక్ యాదగిరి, పాల్వంచ ప్రఖండ మాతృశక్తి సంయోజిక మందా వెంకటరమణ, కొత్తగూడెం బజరంగ్దళ్ సంయోజక్ కిరణ్, కొత్తగూడెం నగర సత్సంగ ప్రముఖ్ అత్తులూరి రాము, చుంచుపల్లి బజరంగ్దళ్ సంయోజక్ సీర మహేష్, భాజపా జిల్లా మాజీ కార్యదర్శి యడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, భాజపా జిల్లా అధికార ప్రతినిధి భేమల్ జైన్‌కుమార్, జిల్లాలోని భద్రాచలం, బూర్గంపాడు, పాల్వంచ, ములకలపల్లి, అశ్వారావుపేట, చంద్రుగొండ, చుంచుపల్లి, కొత్తగూడెం, ఆళ్ళపల్లి, ఇల్లందు మండలాల నుండి అనేకమంది విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదివాసీల కమ్యూనిటీ హాలుకు స్థలం కేటాయించాలి





జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పి ఓ లను కలసిన ఆదివాసీ జె ఏ సి

**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలో ఆదివాసి లకు కమ్యూనిటీ హాల్ స్థలం మంజూరు చేయాలని సోమవారం జిల్లా కేంద్రంలో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో మండల ఆదివాసి జేఏసీ నాయకులు జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పిఓ లను కలిసి మెమోరండాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆదివాసీల కమ్యూనిటీ హాలు కేటాయింపునకు కృషి చేయాలని ఈ క్రమంలోనే గతంలో అంకంపాలెం గ్రామానికి మంజూరైన గురుకుల బాలికల డిగ్రీ కళాశాలను అంకంపాలెం లోనే ఏర్పాటు చేయాలని భద్రాచలం ప్రాజెక్టు అధికారి రాహుల్ బొజ్జ ను కోరారు. స్పందించిన అధికారులు స్థానిక అధికారులకు తెలిపి త్వరలోనే కమ్యూనిటీ హాలు కు స్థలాన్ని ఏర్పాటు చేసి బాలికల డిగ్రీ కళాశాలలో అంకంపాలెం గ్రామంలోనే ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ నాయకులు కోసం వెంకటేష్ దొర, సోయం వీరభద్రం, కారం శ్రీరాములు, వాడే వీరస్వామి, కట్టం ఎర్రప్ప, గడ్డం వెంకటేశ్వరరావు, కారం శ్రీరాములు, కారం బుజ్జి, శ్రీరామ్ మూర్తి, వాసం పోలరావు, గుళ్ళ రాంబాబు, కొర్సా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ ప్రక్రియను సమగ్ర ప్రణాళికతో చేపట్టండి



మొదటి పేజీ తరువాయి

వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలో సాగవుతున్న వరి పంట రకాలను నిర్ణీత ప్రొఫార్మాలో నమోదు చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు సిఎంఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. టార్పాలిన్లు, మాయిచ్చర్లు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ అధికారికి సూచించారు. తుకపు బాట్లు తనిఖీ చేయాలని తూనికలు కొలతల అధికారికి సూచించారు. జిల్లాలో అక్రమంగా ధాన్యం తరలింపును అరికట్టాలని, దానికి తగిన చర్యలు చేపట్టాలని రవాణాశాఖ అధికారులుకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ త్రినాధ్ , జిల్లా పౌరసరఫరాశాఖ అధికారి రుక్మిణి, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్ , వ్యవసాయశాఖ అధికారి బాబురావు, జిల్లా రవాణా శాఖ అధికారి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## కారులో తరలిస్తున్న అక్రమ గంజాయిని పట్టుకున్న ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు

మొదటి పేజీ తరువాయి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పాత మార్కెట్ ఏరియాలో ఎక్సయిజ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారుల నమ్మదగిన సమాచారంతో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా తనిఖీల్లో భాగంగా స్విఫ్ట్ డిజైర్ కార్ లో అక్రమంగా తరలిస్తున్న సుమారు 138 కేజీల గంజాయి, ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకొని గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని పోలీస్ లు అరెస్ట్ చేశారు. గంజాయిని ఒరిస్సా రాష్ట్రం మల్కనగిరి నుండి మహారాష్ట్ర కు తరలిస్తున్నట్లుగా, రూ 38. 50 లక్షలు మార్కెట్ విలువ ఉంటుందని తెలిపారు.

# బొమ్మనపల్లి పాఠశాలలో విద్యార్థులకు తిథి భోజనం



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శిక్షా సప్తాహ్ లో భాగంగా విద్యాశాఖ ఆదేశాలు పాటిస్తూ విద్యార్థులకు ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ (ఐఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో తిథి భోజన కార్యక్రమం సోమవారము నిర్వహించడం జరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు. స్కూల్ అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు పొగాకు లక్ష్మి, బొమ్మనపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్ ఈ భోజనం కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. విద్యార్థులకు ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో పోషకాహార విలువలతో కూడిన భోజనాన్ని, ఫ్రూట్స్ ను అందించడం జరిగిందన్నారు. స్కూల్ హెచ్ఎం ఎం.జ్యోతిరాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ జిఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాసీం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, ఉమెన్స్ గిల్డ్ ప్రతినిధి నసీం పాషా , టీచర్లు జే.పద్మ, నీరజ షారోన్, సిఆర్పి అబ్బయ్య, ఎండిఎం వర్కర్లు సరోజ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# జక్కంను సన్మానించిన ఐఎన్టీయూసీ నాయకులు

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థ కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలో ప్రాజెక్ట్ ప్లానింగ్ ఆఫీస్ లో జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తూ ఈనెల సోమవారం రోజున పదవి విరమణ చేయుచున్న జక్కం.రమేష్ కు ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఐఎన్టియుసి నాయకులు కలిసి వారిని పూల బొకే, శాలువాతో ఘనంగా సన్మానించారు. వారు గతంలో సీ.ఎం.ఓ.ఏ.ఐ, ప్రెసిడెంట్ గా చేయడం జరిగింది. మణుగూరు, కొత్తగూడెం ఏరియాలలో జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహించడం జరిగింది. అనంతరం రజాక్ మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియా లో జి.ఎంగా ఉన్న సందర్భంలో ఏరియాలోని సత్తుపల్లి ఓ.సి.పి,కిష్టారం ఓ.సి.పి , డిపార్ట్మెంట్లలో ఉద్యోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రమోషన్ కు సంబంధించిన విషయం అయన సహాయ సహకారాలు అందించడం జరిగిందని తెలిపారు. పదవి విరమణ పొందుతున్న జక్కం రమేష్ కు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాల తో వారు కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు చెన్నకేశవరావు, ఎస్కే గౌస్, బుటిక.రాజేశ్వర్రా, గోపి కుమార్ స్వామి, ఎండి సత్తార్, సైమన్ ,బాలు, పాష,కె.నటరాజ్,జి.బాలాజీ, పోశం శ్రీనివాస్ రాజశేఖర్.,గోల్కొండ నవీన్, , పోశం శ్రీనివాస్, భరత్, రంగినేని వెంకటేశ్వర్, జయరాజ్,ఖజా పాషా,కిరణ్ కుమార్, రాజేశ్వరరావు, గౌస్, సాంబమూర్తి, రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, డి శ్రీనివాస్, డేవిడ్, మహేష్ మహేష్నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

అదనపు కలెక్టర్ వేణుగోపాల్



కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)- ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్డీఓ విద్యా చందన, అన్ని శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## బెస్ట్ ఎంక్వయిరీ ఆఫీసర్ గా ఏఎస్సై బి.తిరుపతిరావు

డిజిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రం - అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)- వర్టికల్స్ వారీగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో ప్రతిభ కనపరిచిన అధికారులకు ఇటీవల తెలంగాణ రాష్ట్ర డీజిపి జితేందర్ ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. భద్రాద్రి జిల్లా నుండి జూలూరుపాడు పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న బి.తిరుపతిరావు "బెస్ట్ ఎంక్వయిరీ ఆఫీసర్" గా డీజీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఏఎస్ఐ తిరుపతిరావు ని ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన విధులను బాధ్యతతో,నిబద్ధతతో నిర్వర్తిస్తే ఎప్పటికైనా తగిన గుర్తింపు లభిస్తుందని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రాణాప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## పూనెం లక్ష్మక్క మరణం విప్లవోద్యమానికి తీరని లోటు

సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- పూనెమ్ లక్ష్మక్క మరణం విప్లవోద్యమానికి తీరని లోటని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మాణిక్యారం గ్రామ సీనియర్ నాయకులు, పి ఓ డబ్ల్యు నాయకురాలు, మాజీ వార్డ్ సభ్యులు పూనెం లక్ష్మక్క (అచ్చక్క) సంతాప సభ ఎల్లాపురంలో మాజీ సర్పంచ్ మోకాళ్ళ క్రిష్ణ అధ్యక్షతన సోమవారం జరిగింది.ఈ సంతాప సభలో న్యూడెమోక్రసీ రాష్ట్ర అగ్ర నాయకులు ఆవునూరి మధు,గుండాల ఎంపీపీ ముక్తి సత్యం,ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు,ఇల్లందు మండల కార్యదర్శి పొడుగు నరసింహారావు మాట్లాడుతూ పూనెం (అచ్చక్క)లక్ష్మక్క మాణిక్యారంలో మద్యపానాన్ని నిషేధించాలని, తునికాకు రెట్ల పెంపు గురించి, పోడు భూమికై జరిగిన పోరాటలలో, మాణిక్యారం అభివృద్ధి కోసం జరిగిన ఉద్యమంలో పాల్గొన్నదని, ప్రజా అభిమానంతో వార్డ్ సభ్యురాలుగా ఏకగ్రీవంగా ఎన్నికైనదని తెలిపారు. లక్ష్మక్క ఆశయాల కోసం విప్లవ పార్టీ కార్యకర్తలు ప్రతిఘటన పోరాటంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ రాష్ట్ర నాయకులు మోతిలాల్, పిఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు కల్తీ కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే ఉపేక్షించేదిలేదు

నిర్మాణ పనులపై స్థానికులు దృష్టి సారించాలి : ఎమ్మెల్యే కూనంనేని

రూ.67 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, డ్రైనేజి నిర్మాణాలకు శంకుస్థాపన



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న సిసి రోడ్లు, డ్రైన్లు, ఇతర అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే ఉపేక్షించేదిలేదని, ఎలాంటిలోపాలున్నా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. చుంచుపల్లి మండలపరిధిలోని విద్యానగర్ కాలనీలో రూ.67 లక్షల డిఎంఎఫ్టి నిధులతో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైనేజి నిర్మాణాలకు సోమవారం ఆయన శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డిఎంఎఫ్టి, ఎస్డీఎఫ్, ఎన్ఆర్జిఎస్ తదితర పథకాలక్రింద విడుదలైన నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనుల శరవేగంగా కొనసాగుతున్నాయని, ఇప్పటికే డెబ్బై శాతం మేర పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిఉన్న రోడ్లు, డ్రైనజీలలకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. విద్యానగర్ పరిధిలోని చింతల చెరువు అభివృద్ధికి రూ.కోటి మంజూరయ్యాయని పనులు పూర్తయితే ముంపు సమస్య తీరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, తహసీల్దార్ ప్రసాద్, ఎంపిడిఓ అశోక్ కుమార్, డి ఈ సత్యనారాయణ, ఏఈ నాగేందర్, మతిన్, స్థానికులు చీకటి కార్తిక్, మాధవరావు, కృష్ణమూర్తి, శ్రీనివాసరెడ్డి, లక్ష్మణ్, ప్రసాద్, రామకృష్ణ, రవి, బాబు, కృష్ణ, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరిన 'జయశంకర్ కాలని'





గ్రామాల్లో కనీస మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి

శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని జయశంకర్ కాలనీకి చెందిన ప్రజలు కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరారు. లోతువాగు గ్రామపంచాయతీలోని మారుమూల జయశంకర్ కాలనీని సోమవారం ఆయన సందర్శించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సందర్శన సందర్భంగా భూక్యా పార్వతి, శ్యామల విజయలక్ష్మి, ఎడ్ల శ్రీనివాస్, మల్లాది పుల్లయ్య, రావుల నర్సయ్య, కురసం కుమార్, ఎరువు ఎర్రయ్య తదితరుల నేతృత్వంలో కాలనీకి చెందిన 60 కుటుంబాలు కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరాయి. వీరికి ఎర్రకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ గతపాలనలో నిర్లక్ష్యానికి గురైన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి వారికి కావాల్సిన కనీస మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామానికి త్రాగునీరు, అంతర్గరోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ వంటి సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ కావాల్సిన నిధులను వివిధ పథకాల్లో మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. జయశంకర్ కాలనీలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించేస్తామని హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్, మండల నాయకులు లగడపాటి రమేష్, మిర్యాల రాము, ఇర్ప ఎర్రయ్య, కల్లెం పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీపీఎల్ స్కీమ్ కింద కొత్త విద్యుత్ మీటర్లకు దరఖాస్తులు స్వీకరణ



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)- బీపీఎల్ స్కీమ్ కింద నాలుగు మండలాల్లో 930 కొత్త విద్యుత్ మీటర్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కొత్తగూడెం రూరల్ ఏడిఈ ఎండి యాసిన్ చెప్పారు. చంద్రుగొండలోని విద్యుత్ ఉపకేంద్రం కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం వరకు వచ్చిన దరఖాస్తులను ఆయన పరిశీలించారు.చంద్రుగొండకు 285, అన్నపరెడ్డిపల్లి 180, జూలూరుపాడు 245, సుజాతనగర్ కు 220, కొత్త మీటర్ల కోసం దరఖాస్తులు వచ్చాయన్నారు. చంద్రుగొండ మండలంలోని గుర్రాయిగూడెం, పోకలగూడెం, తుంగారం, పంచాయితీలు ప్రధానమంత్రి జుగల్ స్కీం కింద ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ మూడు పంచాయతీల్లో కొత్త విద్యుత్ మీటర్లు, కొత్త లైన్లు విద్యుత్ నియంత్రికలను, ఉచితంగా అందజేస్తామని తెలిపారు. ఈ మూడు పంచాయతీల్లో సర్వే చేసిన అవసరమైన వాటిని గుర్తిస్తారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాల విద్యుత్ శాఖ ఏఈలు ఎంఎల్ నరసింహారావు, సాయి తరుణ్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## డీఎస్సీ ఫలితాలలో విజయం సాధించిన ఉపాధ్యాయులను అభిందించిన..ముళ్ళపూడి



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్)- మెగా డీఎస్సీ ఫలితాలలో విజయం సాధించిన ఉపాధ్యాయులను మండల కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ ఉద్యమ నేత ముళ్ళపూడి వెంకటేశ్వర రావు సోమవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ ఏర్పాటు చేసి నిరుద్యోగాన్ని రూపుమాపే దిశలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ అవకాశాలు ఏర్పాటు చేసే దిశలో డీఎస్సీ ఫలితాలను వెల్లడించడం పట్ల తెలంగాణ నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రానున్న రోజులలో ఎన్నికల వాగ్దానాలలో చేసిన ప్రతి హామీను అమలు చేసి ప్రభుత్వం ప్రజల అభిమానాన్ని చొరుకుంటుందన్నారు.

## రమణ మూర్తి శేష జీవితం సుఖ:మయంగా సాగాలి

టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి సంస్థలో సుధీర్ఘ కాలం పనిచేసి సివిల్ డిపార్ట్మెంట్ లో సీనియర్ వర్క్ ఇన్స్పెక్టర్గా పదవీ విరమణ చేసిన ఎస్వి రమణ మూర్తి శేష జీవితం సంతోషంగా సాగాలని నాగా సీతారాములు అన్నారు. రమణ మూర్తి పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేసిన, మూర్తి సేవలు మరువలేనివని, అంకితభావంతో పని చేసి అందరి మన్ననలను పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని ఆయన కోరారు.

# పదవీ విరమణ పొందిన ఏఎస్సైలను సత్కరించిన జిల్లా ఎస్పీ



**కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)–** పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్సైలు శ్యామ్ సుందర్ రావు, శ్రీనివాసరావు లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో సోమవారం ఘనంగా సత్కరించారు. చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న శ్యామ్ సుందర్ రావు, భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాసరావు పోలీసు శాఖలో తమ సర్వీస్‌ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగింది. గత 40సంవత్సరాలుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ఇద్దరు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు. పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులు పోలీసు శాఖలో తమ అనుభవాలను ఎస్పీతో పంచుకున్నారు. అనంతరం జిల్లా పోలీసుశాఖలో వారు అందించిన సేవలకు గాను ఎస్పీ వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు ఏసోబు, పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం కార్యక్రమం



**అశ్వాపురం, సూర్య(మేజర్‌న్యూస్)–** మండలపరిధిలోని మల్లెలమడుగు సెక్టార్ సవళ్ళగూడెం 2 అంగన్వాడి కేంద్రంలో సోమవారం గర్భిణి స్త్రీలు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం వాటి విలువలను సూపర్వైజర్ ధనలక్ష్మి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రానికి క్రమం తప్పకుండా ప్రతి ఒక్కరూ హాజరై ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు రాకుండా ఆరోగ్యంగా ఉంటారనిన్నారు. అనంతరం పర్యావరణ కాలుష్యాన్ని నివారించడానికి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సెక్టార్లో ఆయా, సెంటర్లో అంగన్వాడి టీచర్లు,తదితరులు పాల్గొన్నారు.

# అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం శారద ఆధ్వర్యంలో బతకమ్మల సందడి





**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** ఈ నెల 12 వ తేదీన జరుపుకునే విజయదశమి సందర్భంగా 10 రోజులు ముందుగానే ప్రారంభించే బతకమ్మ ల సందడి మండల పరిధిలోని అంకం పాలెం ఆశ్రమ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలు బి. శారద ఆధ్వర్యంలో సోమవారం బతకమ్మ ల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు బి. శారద, ఉపాధ్యాయిని బృందం బతకమ్మలను ఎత్తుకొని బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో మా ఊరి బతకమ్మ ఉయ్యాలో అంటూ బతకమ్మ పాటలను పడుతూ పాఠశాలలో సందడి చెశారు ఈ క్రమంలోనే తెలంగాణ సంప్రదాయమైన బతకమ్మల పండుగ బాలికల ఆశ్రమ పాఠశాల లో ప్రారంభించి తెలంగాణ తెలుగు సంప్రదాయాలను విద్యార్థి దశ నుండి బాలికలకు తెలియచేసారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయనిలతో పాటు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# అక్షర ప్రతిభా పురస్కారం అందుకున్న ఉపాధ్యాయుడికి సన్మానం




**బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) –** మండలంలోని మెరంపల్లి బంజర గ్రామంలో జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న డి బాబు అనే ఉపాధ్యాయుడికి రాష్ట్రస్థాయి ప్రతిభా పురస్కారం అవార్డు వరించిన విషయం విధితమే 2024 సంవత్సరంకి గాను విద్యార్థులకు అందించిన నాణ్యమైన విద్య, పదిలో నూరుశాతం ఫలితాలు అందించడంలో ప్రత్యేక పాత్ర పోషించిన హిందీ ఉపాధ్యాయుడు బి బాలు ఈ నెలలో సూర్యాపేటలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో పలువురి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ క్రమంలో తమ స్నేహితులైన బూర్గంపాడు న్యూ సెంచరీ హై స్కూల్ కరస్పాండెంట్ ఆశిక్ (లైక్), సారపాక బ్రిలియంట్ పాఠశాల కరస్పాండెంట్ బిఎన్ఆర్ సోమవారం మొరంపల్లి బంజర పాఠశాలలో అవార్డు పొందిన ఉపాధ్యాయుడు బాలుని శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయాల సాధనకు కృషి చేద్దాం

### గ్రామాలలో సిపిఎం గ్రామ మహాసభలు



**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** అమరవీరుల ఆశయాల సాధనకు కృషి చేద్దామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల. శ్రీనివాస్ టేకులపల్లి మండలంలోని పలు గ్రామాలలో పిలుపునిచ్చారు. సోమవారం లచ్చగూడెం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ మహాసభ దొడ్డ సావిత్రి అధ్యక్షతన జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో రైతులకుఅ సంబంధించిన సాగు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, నిర్వాసితులకు ఉపాధి, నష్టపరిహారం, పునరావాసం కోసం గిరిజనుల హక్కుల కోసం సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించామన్నారు. ఈ పోరాటంలో పాల్గొని అమరులైన భట్టు పాపయ్య, గొగ్గెల భాస్కర్,పోలెబోయిన రామయ్య,లకు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజీవి సీతారాం ఏచూరి కునివాళులు అర్పించారు. వారి ఆశయాల సాధనకు కృషి చేయడమంటే పేద ప్రజలకు అండగా భూమి కోసం, ఉపాధి కోసం, నిర్వాసితుల హక్కుల కోసం పోరాడటమేనని అన్నారు. మండల వ్యాప్తంగా సిపిఎం గ్రామ శాఖ మహాసభలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. లచ్చగూడెం గ్రామ శాఖల కార్యదర్శులుగా దొడ్డ సంపత్ కుమార్, పాయం సమ్మయ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు, మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న, దొడ్డ సావిత్రి, దొడ్డ కోటేశ్వరరావు, ఈసం చుక్కమ్మ,భట్టు సత్తెమ్మ, ముత్తయ్య,కోరం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

### న్యూ ఆక్సఫోర్డ్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని న్యూ ఆక్ఫ్షర్డ్ ప్రిన్సిపల్ విజయభాస్కర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని న్యూ ఆక్సఫోర్డ్ ప్రైవేట్ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని పూజించే గొప్ప సాంప్రదాయం తెలంగాణ సొంతమని అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పూలను పూజిస్తామని తెలిపారు. తెలంగాణ ఆడపడుచుదరూ సంతోషంగా జరుపుకునే పెద్ద పండుగ బతుకమ్మ అని, ఆ తల్లి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి బతుకమ్మ పాటలు ఆలపిస్తూ ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు టిఎస్ 4వ జిల్లా కౌన్సిల్ ఎన్నిక

### అధ్యక్షులుగా డివి, ప్రధాన కార్యదర్శిగా రవి



**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పిఆర్‌టియు నాల్గవ జిల్లా కౌన్సిల్ కమిటీని సోమవారం విద్యానగర్‌లోని శ్రీరామ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు బద్రీనాథ్, సతీష్‌రెడ్డి సమక్షంలో జిల్లా పిఆర్టియు టీఎస్ అధ్యక్షులుగా డి.వెంకటేశ్వరరావును, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యావ్యవస్థకు పిఆర్‌టియు టిఎస్ సంఘం చేస్తున్న సేవలను కొనియాడారు. జిల్లా నూతన కార్యవర్గ సభ్యులుగా జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జహంగీర్ షరీఫ్, పి.నరసయ్య, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు పి.దుర్గా భవాని, ఉపాధ్యక్షులుగా టి.ఈశ్వర్, బి.సైదులు, కె.శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షులుగా జి.కళావతి, కార్యదర్శులుగా కె.వెంకటేష్, కె.ప్రసాద్, ఎండి.ఆరిఫ్ హుస్సేన్, బి.శ్రీనివాస్ రెడ్డి, రామస్వామి, మహిళా కార్యదర్శిగా పి.చంటిల చేత రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డివెంకటేశ్వరరావు, బి.రవిలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, వివిధ మండలాల కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు..





# తృటిలో తప్పిన ప్రమాదం బస్ నుండి జారి పడి వృద్ధురాలుకి స్వల్ప గాయాలు



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ఆర్టీసీ బస్సు దిగబోయి వృద్ధురాలు తీవ్ర గాయాలపాలైన ఘటన మండల పరిధిలోని చెలగట్టులో జరిగింది. వివరాల్లోకి వెళితే.. నడిమిగూడెం గ్రామానికి చెందిన వృద్ధురాలు పాయం లక్ష్మి తన స్వగ్రామం దగ్గర ఆర్టీసీ బస్సు ఎక్కి కూతురు ఇంటికి వెళ్తున్న క్రమంలో చలగట్టు పాతూరు దగ్గర బస్సు దిగే క్రమంలో బస్సు ఆగే సమయానికి ప్రమాదవశాత్తు జారిపడిపోవడంతో తలకు, చేతికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే 108 లో ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకెళ్లి ప్రథమ చికిత్స అందించారు.

# కాంగ్రెస్ నేత కారుమంచి వెంకయ్య సేవలు శిరస్మరణీయం

## –రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, –కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాడ దుర్గ ప్రసాద్

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**

తిరుమలాయపాలెం మండలం తిమ్మక్కపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కారుమంచి వెంకయ్య 10 ఏళ్ల పాటు సర్పంచ్ గా ఉండి కాంగ్రెస్ పార్టీ గ్రామ అభివృద్ధికి ఎంతో కృషిచేసిన మహోనీ యుడు ఆయన చేసిన సేవలు శిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాడ దుర్గ ప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు సోమవారం మండల పరిధిలోని తిమ్మక్కపేట గ్రామంలో కారుమంచి వెంకయ్య దశ దిన కర్మ సందర్భంగా జరిగిన సంతాప సభలో వారు పాల్గొని ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ



దుర్గాప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని, కాంగ్రెస్ సీనియర్ నేత చావా చిన్న వెంకటేశ్వరరావు, కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ చావా వేణు గోపాలకృష్ణ, మాజీ సర్పంచ్ లు సంద్ర వెంకన్న, చుంచు రాములు, పొట్ల రమేష్, టిఆ ర్ఎస్ నేత మోతారపు సుధాకర్, సిరిపురపు నాగేంద్రప్రసాద్ సత్య వతి దంపతులు, నామ శరత్ బాబు, గడి పూడి రాజా, కారుమంచి వెంకయ్య కుమా రుడు కారుమంచి ఉపేందర్ కుమార్తెలు వీర కుమారి సత్యవతి గోవిందమ్మ.

# యూత్ పెస్టివల్‌లో ఆకట్టుకున్న కారేపల్లి స్టాల్..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 30) ఖమ్మంలో జరుగుతున్న యూత్ పెస్టివల్‌లో కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ స్టాల్ ఆకట్టుకుంది. కళాశాల మెకానికల్ డిపార్ట్‌మెంట్ అధ్వర్యంలో నిర్వహి ంచిన స్టాల్‌ను జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి రవిబాబు, డీఈవో సోమశేఖర శర్మ, డీవైఎస్‌వో సునిల్‌కుమార్‌లు సందర్శించి ప్రశంసి ంచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి తెలిపారు. పెస్టివల్‌లో కారేపల్లి కళాశాల మాత్రమే మోడల్ ప్రదర్శించటంతో అధికారులు అభినందలు తెలిపారన్నారు. యూత్ పెస్టివల్‌లో కళాశాల బాలికలు డాన్స్, వ్యాసరచన, పోటీలలో పాల్గని ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. మోడల్ ఎగ్జిబిట్ తయారిలో ఎంటీ డిపార్ట్‌మెంట్ అధ్యప కులు దుర్గాప్రసాద్, ల్యాబ్ అసిస్టెంట్ రాంబాబు, బాలికలను పోటీల కు సన్నద్ధం చేయటానికి మహిళా అధ్యపకులు కృష్ణవేణి, సుధా లు చేసిన కృషిని ప్రిన్సిపాల్ అభినందించారు. విద్యార్థులను అన్ని అభివ ృద్ధికి అధ్యాపకులు, సిబ్బంది చూపుతున్న చొరవను ప్రశంసించారు.

# అయ్యప్ప స్వాముల అన్నదానానికి రూ,లక్ష విరాళం ప్రకటించిన యువ నేత దేవరపల్లి పట్టాభి

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 1**



దుర్గమ్మ, శివయ్య,అయప్ప స్వాముల దీక్షదారుల అన్నప్రసాద కార్యక్రమానికి రూ.లక్ష విరాళం ప్రకటించారు దేవరపల్లి నాగ ప్రసాద్ అరుణ దంపతుల కుమారుడు దేవరపల్లి పట్టాభి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే దీక్ష చేస్తున్న స్వాములకు అన్నప్రసాద కార్యక్రమానికి,మాల ధారణ,ఇరుముడి కార్యక్రమాల సామాగ్రి కొరకు లక్ష విరాళం అందిచినట్లు తెలిపారు. కల్లూరు మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో భగవంతుని ఆశీర్వాదంతో సంతోషంగా ఉండాలని స్వామి వారిని మొక్కుకున్నట్లు తెలియజేశారు. విరాళాన్ని కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో అయ్యప్ప కమిటీకి అందజేశారు.

# ప్రజా సమస్యలపై అర్జీలు వెల్లువా

## –కేజీబీవీ పాఠశాల మరియు కళాశాలలోని సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ లో బహుజన్ సమాజ్ పార్టీ వినతిపత్రం

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో లోని ఎంపీడీవో ఆఫీసులో ప్రజా సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించే ప్రజావాణి కార్యక్రమానికి అనూహ్యస్పందన ప్రజావాణి కార్యక్రమంలో అత్యధికంగా రెవెన్యూ సంబంధించిన దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు అదేవిధంగా బహుజన సమాజ్ పార్టీ తరఫున కే జీ బీ వీ పాఠశాల మరియు కళాశాల లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగింది. అందులో ముఖ్యంగా విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా టాయిలెట్స్ లేవని అలాగే విద్యార్థుల కోసం వస్తున్న పేరెంట్స్ వేచి ఉంటానికి ఎలాంటి వసతి లేకపోవడం వల్ల వారు ఎండలో నిరీక్షించవలసిన పరిస్థితి వారికి వెయిటింగ్ కోసం పాఠశాల వెలుపల సౌకర్యం కల్పించాలని, మరీ ముఖ్యంగా ఊరు చివరలో ఉన్న పాఠశాల మరియు కళాశాలలో ఆరో తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ ఉన్నప్పటికీ ఎత్తు తక్కువ ఉండటం వలన విద్యార్థులు విద్యార్థినిలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అలాగే ఊరుకు చివర్లో ఉండటం వల్ల కోతల బెడద కూడా ఎక్కువగా ఉండే పలుమార్లు విద్యార్థులను గాయపరిచిన సందర్భాలు ఉన్నాయి కావున ప్రహరీ గోడ ఎత్తును పెంచి దానిపై సోలార్ ఫినిషింగ్ వేయడం ద్వారా విద్యార్థులకు రక్షణ ఉంటుందని బహుజన్ సమాజ్ పార్టీ పాలేర అసెంబ్లీ అధ్యక్షుడు మట్టే నాగేశ్వరరావు గారు మరియు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొమ్ము పూలే ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. స్పందించిన అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది





# రైతులకు రుణాలు ఇచ్చి ఆదుకుంటాం

## –కామేపల్లి పిఏసిఎస్ మహా జనసభ లో చైర్మన్ వెల్లడి



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

రైతులకు తమ సొసైటీ ఆధ్వర్యంలో రుణాలు ఇచ్చి ఆదుకుంటామని కామేపల్లి పిఏసిఎస్ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం యాదవ్ వెల్లడించారు. సోమవారం కామేపల్లి సొసైటీ ఆవరణలో జరిగిన మహాజనసభ లో ఆయన మాట్లాడుతూ సొసైటీ ద్వారా రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ సొసైటీ కి రూ45 లక్షల నిధులు వచ్చాయని వాటిని సొసైటీ లో ఉన్న కొత్త సభ్యులతో పాటు పాత సభ్యులకు రుణాలు ఇస్తామని వెల్లడించారు. దీంతోపాటు రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు పురుగు మందులు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సభలో డిసిసిబి సూపర్వైజర్ ఆసిఫ్ అలీ, సీఈవో నాగయ్య, సొసైటీ పాలకవర్గ సభ్యులు రాంబాబు, దేవండ్ల యాదగిరి, పెంట్యా,లక్ష్మి ,వెంకట నరసమ్మ,పద్మ, వీరయ్య, నాగభూషణం, జైత్రం తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ పిల్లలకు వాటర్ బాటిల్స్ వితరణ

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 30)మండలం మీట్యాతండా అంగన్‌వాడి కేంద్రంలోని పిల్లలకు ఎస్‌కె.యాకూబ్ పాషా–రషిదా బేగం దంతులు వాటర్ బాటిల్స్, నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, ఇతర వస్తువులను వితరణ చేశారు. సోమవారం రహిషబేగం పుట్టిన రోజు పురస్కరించుకోని పిల్లలకు అవసమైన వస్తువలు దంపతులు అందజేశారు. మీట్యా తండా లో అంగన్‌వాడీల క్లస్టర్ మీటింగ్ జరిగింది. ఈసమావేశంలో అంగన్‌వాడీలు తయారు చేసిన పౌష్టికాహారాన్ని ప్రదర్శించారు. పౌష్టికాహార లోపాన్ని అధిరోహించటానికి తీసుకోవల్సిన చర్యలను సూపర్‌వైజర్ రాధ వివరించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీలు విజయకుమారి, శనగ బేబి, శాంతి, సరస్వతి, లక్ష్మి, రోజామణి, రఘుపతి, సుమలత, రజిత తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు ఉన్న ఉద్యోగి మృతి బాధాకరం- మాజీ ఎమ్మెల్యే రాములునాయక్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్30) వృత్తిలో రాణిస్తూ ఎంతో భవిష్యత్తు ఉన్న ఫారెస్టు ఉద్యోగి కారేపల్లి మండల సూర్యతండాకు చెందిన చందావత్ సురేష్ మృతి బాధాకరమని వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ అన్నారు. పాల్వంచలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న చందావత్ సురేష్ ఇటివల గుండెపోటుతో మృతి చెందాడు. మృతిని సంస్మరణ కార్యక్రమంలో సోమవారం ఖమ్మంలో జరిగింది. ఈకార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ మృతుడు సురేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. కుటుంబాన్ని ఓదార్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోత్ పద్మావతి, మాజీ వైఎస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, జీవన్‌లాల్ యువసేన రాష్ట్ర నాయకులు అజ్మీర వీరన్న, ఏఐబీఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు భూక్యా రాంకిషోర్, నాయకులు జర్పుల ప్రసాద్, బానోత్ సక్రు, అజ్మీర బన్సీలాల్, బానోత్ దాస్య, చందావత్ హరిదాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించాలి....

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -మెరుగైన విద్యను అందిస్తూ, విద్యార్థుల ఎదుగుదలను పర్యవేక్షించాలి**

**-మధ్యాహ్న భోజన నాణ్యత పెంచుతూ విద్యార్థులలో సమానత్వం సాధించాలి**

**-ప్రతి రోజూ పిల్లలంతా కలిసి మధ్యాహ్న భోజనం చేయాలి,**

**-విద్యార్థుల ప్రమాణాలను క్రమక్రమంగా మెరుగుపర్చాలి**

**-పాఠశాల విద్య అభివృద్ధి, పదవీ విరమణ ఉద్యోగులకు సన్మానం, కలెక్టరేట్ లో మౌళిక వసతులపై జిల్లా అధికారులతో చర్చించి పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం ,సూర్య బ్యూరో**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పాఠశాల విద్య అభివృద్ధి, పదవి విరమణ ఉద్యోగులకు సన్మానం, కలెక్టరేట్ లో మౌళిక వసతులపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లాలో అమలవుతున్న బుధవారం ప్రభుత్వ పాఠశాల భోజనం కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం నాణ్యతను జిల్లా అధికారులు ప్రతి వారం పరిశీలించిన దానిపై ఫీడ్ బ్యాక్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించడం ముఖ్యమని, ఇందులో భాగంగా పాఠశాలలో మౌళిక వసతులు కల్పించడంతో పాటు విద్యా బోధనలో మార్పు, విద్యార్థుల ఎదుగుదల పర్యవేక్షణ కీలకమని అన్నారు. పిల్లల ఎదుగుదల సరిగ్గా ఉంటే పాఠ్యాంశాలు బాగా అర్థమవుతాయని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంపై జిల్లాలో ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి బుధవారం జిల్లా అధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలిస్తున్నారని, దానికి సంబంధించి సరైన ఫీడ్ బ్యాక్ అందించాలని అన్నారు. పాఠశాలలోని విద్యార్థులు ఎదుగుదలను పరిశీలించాలని, వయస్సుకు తగిన బరువు, ఎత్తులేని విద్యార్థులను గుర్తించాలని అన్నారు. పాఠశాలలో భోజన నాణ్యతను మెరుగుపరిచేందుకు ముందుగా పాఠశాలకు సరఫరా అవుతున్న బియ్యం నాణ్యతను పరిశీలించాలని అన్నారు. పాఠశాలలకు నాణ్యమైన రైస్ డెలివరీ అయ్యేలా ఎం.ఎల్.ఎస్ పాయింట్ వద్ద చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన రైస్ అయితేనే పాఠశాల వద్ద డెలీవరి తీసుకోవాలని అన్నారు. పాఠశాల భోజనంలో కరివేపాకు వేయడం వల్ల అనీమియా దూరం చేయవచ్చని, పిల్లలు కరివేపాకు తినేలా ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో కొంతమంది విద్యార్థులు టిఫిన్ బాక్స్ తీసుకుని రావడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థుల మధ్య సమానత్వం తీసుకుని వచ్చేందుకు పిల్లలంతా కలిసి మధ్యాహ్నం భోజనం చేసేలా పాఠశాలలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మధ్యాహ్న భోజన నాణ్యత పెంచుతూ విద్యార్థులలో సమానత్వం సాధించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల ఉన్న చెడ్డ పేరు తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలలో మరింత విశ్వాసం కల్పించాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యా ంశాలు బోధించడమే కాకుండా అది పిల్లలకు అర్థమయ్యేలా చూడాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థుల లెర్నింగ్ స్థాయిపై బేస్ లెవెల్ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల లెర్నింగ్ స్థాయి అధ్యయ ^నంపై ఎటువంటి తప్పులు జరగవద్దని, తక్కువ ఉంటే తక్కువగానే నమోదు చేయాలని కలెక్టర్ అన్నారు.ఒకేసారి విద్యార్థుల లెర్నింగ్ స్థాయి పెరగదని, క్రమక్రమంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తక్కువ విద్య ప్రమాణాలు ఉన్న విద్యార్థుల ప్రమాణాలు పెంచేందుకు ప్రణాళికా బద్ధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులతో ఉపాధ్యాయులు స్నేహపూర్వకంగా ఉంటూ వారిని వివిధ అంశాలలో ప్రోత్సహిస్తూ మంచి గైడెన్స్ అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు డి.ఎం. ఎఫ్.టి. నుంచి టాయిలెట్స్ నిర్వహణకు పాఠశాల శుభ్రం చేసేందుకు ఒకరిని నియవి ంచేందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించామని, వీరి నియామకం జరిగింది లేనిది, వీరి పని తీరును జిల్లా అధికారులు గమనించాలని అన్నారు. టాయిలెట్ల స్థితిగతుల వివరాలు అందజేయాలని అన్నారు. పిల్లందరికి చేతులు కడుక్కునే అలవాటు అలవర్చాలని అన్నారు. భోజనం చేసిన తరువాత వ్యర్థాలు క్రమ పద్ధతిలో తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని, ఎరువు తయారీకి చర్యలు తీసుకోవాలని, ప్రతి జిల్లా అధికారి ఒక



ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకుని న్యూట్రీ గార్డెన్ ఏర్పాటు చేయాలని, దీనికి సంబంధించి ప్రణాళిక రూపొందించాలని అన్నారు.

**రిటైర్ అయ్యే ఉద్యోగులను గౌరవించాలి**

మూడు దశాబ్దాలు పైగా ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవలు అందించిన ఉద్యోగులను గౌరవిం చాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లాలో పదవీ విరమణ పొందుతున్న ప్రభుత్వ ఉద్యోగులకు (ఏ స్థాయి వారైనా) జిల్లా కలెక్టరేట్ లో రిటైర్మెంట్ రోజున సన్మానం చేయాలని, అక్టోబర్ నెల నుంచి ఈ కార్యక్రమం అమలు కావాలని, దీనికి అనుగుణంగా రిటైర్మెంట్ పొందే ఉద్యోగుల వివరాలు ముందస్తుగా కలెక్టరేట్ పరిపాలన అధికారికి జిల్లా అధికారులు అందజేయాలని, అలాగే రిటైర్మెంట్ రోజున అన్ని బెనిఫిట్స్ వచ్చే విధంగా ఉత్తర్వుల ప్రతులను అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లో అవసరమైన వసతులు ఏర్పాటు చేస్తున్నామని, వారాంతం వరకు కలెక్టరేట్ వద్ద బస్ స్టాప్ సిద్ధం అవుతుందని, క్యాంటీన్ ఏర్పాటు చేశామని, పాలు ఇచ్చే తల్లులకు, పీరియడ్స్ లో ఉన్న మహిళల కోసం కలెక్టరేట్ లో ప్రత్యేక రూమ్ ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో అవసరమైన పరికరాల ఏర్పాటుకు సలహాలు, సూచనలు ఉంటే అందజేయాలని అన్నారు. కలెక్టరేట్ లో ఉన్న క్రచ్ (పిల్లల సంరక్షణ కేంద్రం) లో చిన్న పిల్లలకు మధ్యాహ్నం భోజన్ అందించాలని, ప్లాస్టిక్ వాడకం నివారణకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేయాలని అన్నారు.

**రిటైర్ అయిన ఉద్యోగిని సన్మానించిన కలెక్టర్**

సోమవారం పదవీ విరమణ పొందిన పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అజయ్ కుమార్ ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, డి. మధుసూదన్ నాయక్, డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# బేబిమూన్ పాఠశాలలో అంబరాన్నటిన బతుకమ్మ సంబురాలు





**ఖమ్మం ,సూర్య బ్యూరో**

నగరరంలోని స్థానిక బేబిమూన్ పాఠశాలలో సోమవారం నాడు బతుకమ్మ సంబురాలు కులమతాలకు అతీతంగా సామూహికంగా ఆధ్యాత్మిక అనురాగఅనుబంధాలు ఉట్టిపడేలా అందరి పండగలా ఆడి పాడి ఘనంగా ఆడి ఐకమత్యాన్ని చాటిచెప్పారు. రంగురంగుల పూలతో బతుకమ్మని పేర్చి విద్యార్దులు ఉపాధ్యాయులు రంగ రంగ వైభవంగా ఆటపాటలతో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు .ఈసందర్భగా పాఠశాల కరస్పాండెంట్ కేసా వీరన్న మాట్లాడుతూ ఈ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి వారసత్వానికి అస్థిత్వానికి ప్రతీకనిఇది రెండు వేల సంవత్సరాల చరిత్ర కలిగినదని తెలిపారు.ఈ పండుగ పూర్వం శాతవాహనులు కాకతీయులు ఇక్ష్వాకుల కాలంలో జరుపబడిందని, నిజాం కాలంలో కూడా ఎంతో ప్రాబల్యం ప్రాశస్త్యం పొందిందన్నారు. ఈ పండుగ బంధాలు అనుబందాలకు ప్రతీకలుగా నిలుస్తుందని తెలిపారు బతుకమ్మ పండుగ ప్రధానంగాప్రకృతి పండుగ పూలపండుగా ప్రపంచంలోనే ఎంతో ప్రసిద్ధి పొందిందని ,తంగేడు, బీర గునుగు, గుమ్మడి పూలలో ఎన్నో ఔషధగుణాలు కలిగివుండి ఆరోగ్యాన్ని కాపాడతాయన్నారు.శ్రీ లక్ష్మీనీమహిమలో అనే ప్రసిద్ధి పొందిన బతుకమ్మ పాటలో విధ్య జ్ఞానం వృద్ధికి ప్రతీకలుగా పార్వతి లక్ష్మీ సరస్వతి ముగ్గురి దేవతల ప్రస్తావన వుంటుందని అన్నారు. అలాగే స్థానిక చరిత్ర జానపద చరిత్ర నైతిక విలువలు ప్రబోధించబడతాయని త్రిమూర్తుల తత్వం జనజీవన అస్థిత్వం ఆడబిడ్డలు తల్లిగారిండ్లకు రావడం అంతర్లీనంగా కనిపిస్తుందన్నారు. ప్రకృతిని ఆరాధించే ఈ పండుగలో ప్రధానంగాప్రకృతికి మానవునికి వున్న సంబంధాన్ని తెలిపే గొప్ప పండుగని సామూహిక జనజీవన విధానానికి ప్రతీక అని కొనియాడారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు విద్యార్దులు అధిక సంఖ్యలో ఐక్యంగా పాల్గొని విజయవంతం చేశారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీసు,హెూంగార్డు ఆఫీసర్లను సన్మానించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ,సూర్య బ్యూరో**

ఉద్యోగ విరమణ పొందిన పోలీసు, హెూంగార్డు అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ శాఖ మన్ననలు పొందారని పోలీస్ కమిషనర్ కొనియాడారు. రిటైర్ మెంట్ తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని, మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

**ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు**

1) Sk. ఉస్మాన్ అలీ, ఎస్ఐ, 2) ఎ. వీరభద్రరావు, ఏఆర్ఎస్ఐ, 3) MD. అఫ్జల్, ASI, 4) S. కామేశ్వరరావు, ARHC

**హెూంగార్డు ఆఫీసర్లు**

1) Sk . Gouse, 2) Sk. Moulali, 3) Ch. Koteswer rao, ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాద్ రావు ఆర్ ఐ కామరాజు , సురేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వేంకటేశ్వర్లు,హెూంగార్డు అసోసియేషన్ అధ్యక్షుడు రఫీ వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్







**ఖమ్మం ,సూర్య బ్యూరో**

ప్రజావాణిలో తమ సమస్యలు తెలుపుతూ ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, డి. మధుసూదన్ నాయక్, డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వోఓ ఎం. రాజేశ్వరి లతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిష్కారానికి ఆదేశిస్తూ, సంబంధిత అధికారులకు ఫార్వార్డ్ చేశారు.తిరుమలాయపాలెం మండలం మేడిదపల్లి రెవెన్యూ గ్రామానికి చెందిన ముదిరెడ్డి నర్సిరెడ్డి ఎస్సారెస్పీ ఓల్డ్ కెనాల్ డిబిఎం 60.25 ఆర్ క్రింద 32 కుంటల భూమి కోల్పోయానని దానికి నష్టపరిహారం అందలేదని, ఆ భూమి రైతు బంధు డబ్బులు కూడా రాలేదని, నష్టపరిహారం, రైతుబంధు డబ్బులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, భూ సేకరణ విభాగానికి రాస్తూ సమస్యను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన పి. నాగరాజు మార్చి 4న పంచాయతీ కార్యదర్శిగా పోస్ట్ ఇస్తామని జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం నుంచి ఒరిజినల్ సర్టిఫికెట్ ధ్రువీకరణ చేశారని, ఇప్పటి వరకు పోస్టింగ్ ఇవ్వలేదని, ప్రస్తుతం కల్లూరు, తల్లాడ, సత్తుపల్లి, వి.ఎం. బంజర మండలాల్లో ఖాళీగా ఉన్న పోస్టుకు అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ పరిపాలన అధికారికి రాస్తూ పరిశీలించి, ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు. కామేపల్లి మండలం ముచ్చర్ల రెవెన్యూ సాతానిగూడెం గ్రామానికి చెందిన డి. మంగతాయమ్మ సర్వే నెంబర్ 520లో తన 9 గుంటల భూమిని వై. వెంకట నారాయణ ఆక్రమించారని, రెవెన్యూ రికార్డులు పరిశీలించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగరం శ్రీనగర్ కాలనీకి చెందిన కోట సుమ తాను బిఎస్సీ, పిజిడిసిఏ, ఇంగ్లీష్, తెలుగు లోయర్, హయ్యర్ టైపింగ్ విద్యార్హత కలిగి ఉన్నానని, తనకు చెవిటి, మూగ బ్యాక్ లాగ్ పోస్టులలో ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పై విస్తృత ప్రచారం చేయాలి....

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### -చిన్నారి పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ,సూర్య బ్యూరో**





చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పై విస్తృత ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన చిన్నారి పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పిల్లల అక్రమరవాణా, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, ఆన్ లైన్ వేధింపులు, మాదకద్రవ్యాలు మొదలగు అంశాల నివారణ, పిల్లలలో వచ్చే శరీర మార్పులు, గుడ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన సంబంధిత అంశాలను వివరిస్తూ చిన్నారి గోడ ప్రతులను రూపొందించి అందరిలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చైల్డ్ హెల్ప్ లైన్ కట్టుదిట్టంగా పనిచేస్తుందని, పిల్లల అక్రమ రవాణా, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, ఆన్ లైన్ వేధింపులు , మాదకద్రవ్యాలు మొదలగు అంశాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కు సమాచారం అందించాలని అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, డి. మధుసూదన్ నాయక్, డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్డీవో రాజేశ్వరి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిపివో విష్ణువందన, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కమిషనరేట్లో పట్టుబడిన 624 కిలోల గంజాయి దహనం

**ఖమ్మం ,సూర్య బ్యూరో**



వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నేతృత్వంలో సోమవారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన 624 కిలోల ఎండు గంజాయిని అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్ పర్యవేక్షణలో పోలీస్ ఫైరింగ్ రెంజ్ మంచుకొండ అటవీ ప్రాంతంలో నిర్వీర్యం చేశారు.ఖమ్మం వన్ టౌన్ , ఖమ్మం టూ టౌన్ , ఖమ్మం త్రీ టౌన్ , నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, వేంసూరు, కల్లూరు పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 7 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసినట్లు అడిషనల్ డిసీపీ తెలిపారు. జిల్లాలో ఠాణాల్లో నిల్వ ఉన్న గంజాయి సరకును కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వీర్యం చేశామన్నారు. కార్యక్రమంలో సిఐలు ఉదయ్ కుమార్, రమేష్, జానర్ధన్, ఉస్మాన్ షారిఫ్ , కల్లూరు ఎస్సై ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేడు అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం....

### -జిల్లా సంక్షేమ అధికారి కే. రాంగోపాల్ రెడ్డి

### -వయోవృద్ధులు, వయోవృద్ధుల ఆశ్రమాలు నిర్వహించు నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

**ఖమ్మం ,సూర్య బ్యూరో**

సంచాలకులు,వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, హైదరాబాద్ ఆదేశాలనుసారం అక్టోబర్ 1న అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ వేడుకలను స్థానిక టీ.టీ.డీ.సీ. నందు ఉదయం 10 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి కె. రామ్ గోపాల్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా నందు గల వయోవృ ద్ధులు, వయోవృద్ధుల ఆశ్రమాలు నిర్వహించుచున్న నిర్వాహకులు అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కే. రామ్ గోపాల్ రెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బోనకల్లు పోలీస్ స్టేషన్‌ను అకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్





**ఖమ్మం ,సూర్య బ్యూరో**

ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి కేసులు నమోదు చేసి నిష్పక్షపా తంగా దర్యాప్తు చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. సోమవారం బోనకల్లు పోలీస్ స్టేషన్ పనితీరును పరిశీలి ంచేందుకు అకస్మికంగా సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విధి నిర్వహణలో రోల్ క్లారిటీ వుండాలని, పోలీస్ స్టేషన్లకు వచ్చే అర్జీల విచారణ కోసం అప్పగించే భాధ్యతలను సెక్టార్ పోలీస్ అధికారులకు సిరియస్ గా తీసుకొని విచారణ చేపట్టాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని అన్నారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. ప్రతి కేసులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెంచాలని, సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా నియంత్రించేందుకు రాత్రి గస్తీ, పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు ఇటీవల వచ్చిన ఫిర్యాదులపై చేపట్టిన విచారణ నివేదికలను, రికార్డులను ఈ సందర్భంగా పరిశీలించారు.

# వరద బాధితుడికి ఆర్ జె సి కృష్ణ సహాయం



**ఖమ్మం ,సూర్య బ్యూరో**

మున్నేరు వరద బాధి తుడు జానపద కళా కారుడు పమ్మి రవి కి నిత్యవసర సరుకుల లను ఎస్బిఐటి ఆర్ జె సి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ సోమవారం వరద బాధితునికి అందించారు.

# జిల్లాస్థాయి క్రీడలకు మర్లపాడు విద్యార్థులు ఎంపిక

**– హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:** ఇటీవల జరిగిన మండల స్థాయి, జోనల్ స్థాయి క్రీడల్లో జెడ్పీఎస్ఎస్, మర్లపాడు విద్యా ర్థులు అద్భుత ప్రదర్శన కన బరిచి జిల్లా స్థాయి క్రీడ లకు ఎంపికయ్యారు. వాలీ బాల్ అండర్ 17 విభాగం నుండి కుమారి కొండూరి కవిత, అండర్ 14 విభాగం నుండి కుమారి నరెడ్ల లక్ష్మి తిరుషా రెడ్డి లు ఖమ్మం జిల్లా జట్టుకి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ క్రీడలు శారీరక ఎదుగు దలకు, మానసిక వికాసానికి ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. అద్భుత ప్రతిభ కనపరిచి జిల్లా స్థాయి జట్టుకు ఎంపికైన విద్యార్థులను వారు అభినందించారు. రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక కావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి. భీమరాజు, ఉపాధ్యాయులు షబ్బీర్, చంద్రశేఖర్,రమాదేవి వెంకట్రామేశ్వర స్వామి వీరయ్య,కోటారెడ్డి, బంగారు, రామకృష్ణ ,నాగూర్ తదితరులు పాల్గొన్నారు

# కీచక ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించాలి

**-విద్యార్థినులను లైంగిక వేధింపులకు గురి చేస్తే సహించం, -ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కిచక ఉపాధ్యాయుని దిష్టిబొమ్మ దగ్ధం**




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన కొందరు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ వృత్తికే కళంకం తెస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికల రామకృష్ణ అన్నా రు. ఇటీవల వైరా మండల పరిధిలోని పాల డుగు గ్రామంలో ఆ పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారని ఇటువంటి ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించాలని రామకృష్ణ అన్నారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కీచక ఉపాధ్యాయుని దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ గౌరవప్రదమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులే ఆ వృతికి మచ్చ తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆయన మండిపడ్డారు. విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, అనుచితంగా ప్రవర్తించి మొత్తం ఉపాధ్యాయ వృత్తినే భ్రష్టు పట్టిస్తున్నారని ఆయన విమర్శి ంచారు. విద్యార్థినులను తమ వెకిలి చేష్టలతో వేధింపులకు గురిచేసి, విద్యార్థినులు పాఠశాలకు రావాలంటేనే భయపడేలా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఒకవైపు ప్రైవేట్ విద్యాసంస్థల జోరుకు ప్రభుత్వ విద్యా రంగం కుదేలై పోతుంటే దాన్ని రక్షించాల్సింది పోయి, భక్షిస్తుంటడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించే కీచక ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించి, ఉపాధ్యాయ వృత్తి నుండి తొలగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు శివ నాయక్ ,వంశీ, మనోజ్, రాకేష్ మౌనిక, ప్రవళిక, చైతన్య, రమ్య దివ్య, అను, సంధ్య తదితరులు పాల్గొన్నారు...

# సిఎంఆర్ ధాన్యం పక్కదారిపై మంత్రి "తుమ్మల"కన్నెర్ర

**–తక్షణమే ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని కలెక్టర్‌కు ఆదేశం**

**–అలసత్వం వహించిన అధికారులు...**

**–ఇష్టారాజ్యంగా వ్యవహరించిన మిల్లర్లపై ఎంక్వయిరీ**

**–క్రిమినల్ కేసులు నమోదు,కఠిన చర్యలకు మంత్రి తుమ్మల గ్రీన్ సిగ్నల్**

**ఖమ్మం ,సూర్య బ్యూరో**
జిల్లాలో సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టడంపై వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కన్నెర్ర చేశారు. అధికారుల అలసత్వం మిల్లర్లు ఇష్టారాజ్యంతో కోట్లాది రూపాయల ధాన్యం అక్రమార్కుల చేతిలో కి వెళ్లడం పై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ కు మంత్రి తుమ్మల స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో అక్రమంగా ధాన్యం తరలింపు పై సమగ్ర దర్యాప్తు చేపట్టాలన్నారు. ధాన్యం పక్కదారి పట్టడానికి కారకులను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ వ్యవహారంపై ప్రత్యేక అధికారులతో లోతైన విచారణ చేపట్టి తక్షణమే ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్ ను మంత్రి ఆదేశించారు. జిల్లాలో కొందరు అధికారుల నిర్లక్ష్యం



కారణంగా మిల్లర్లు అక్రమాలకు పాల్పడ్డారని దీనిలో బాధ్యులైన ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తే లేదన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అక్రమాలకు పాల్పడిన రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృత్తం కాకుండా నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తే ఎవరిని ఉపేక్షించవద్దన్నారు. పారదర్శక పాలనకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని, దుర్వినియోగానికి పాల్పడిన వారికి శిక్ష తప్పదన్నారు. ధాన్యం అక్రమ రవాణాపై ప్రత్యేక విచారణ జరిపి, బాధ్యులపై క్రిమినల్ నమోదు చేయాలన్నారు. అక్రమార్కులను కఠినంగా శిక్షించాలని మంత్రి తుమ్మల కలెక్టర్ ను ఆదేశించారు.

# ఘనంగా జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు

**–వివిధ అంశాలలో పోటీల నిర్వహణ**

**–స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జిల్లా స్థాయి యువ కళాకారుల ఎంపిక, సైన్స్ మేళా నిర్వహణ... జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి**

**ఖమ్మం ,సూర్య బ్యూరో**
జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహి ంచారు. జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి అధికారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధికారులు, యువజన అవార్డు గ్రహీతలు పాల్గొని మాట్లాడారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి, ఆయన చూపిన మార్గాన్ని స్మరించుకున్నారు. అనంతరం సైన్స్ మేళా, జానపద నృత్యం, జానపద గేయాలు, లైఫ్ స్కిల్ కాంపోనెంట్, యువకృతి తదితర అంశాలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా క్రీడల సంస్థ మేనేజర్ ఉదయ్ కుమార్, యువజన







సంఘాల జిల్లా అధ్యక్షులు ఉమా శంకర్, యువజన సంఘాల నాయకులు జక్కుల వెంకట రమణ, భవిష్య మెడికల్ అకాడమీ రాంరెడ్డి, అధికారులు, యువత పాల్గొన్నారు.

# వాచ్ మెన్- మాన్ సింగ్ మనోహర్ సేవలు మరువలేనివి

**–విధుల్లో నిబద్ధత నిజాయితీగల వ్యక్తి**

**–ఉద్యోగ విరమణ అభినందన సభలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహం (బి) ఖమ్మం, వాచ్ మెన్ మాన్ సింగ్ మనోహర్ ఈరోజు ఉద్యోగ పదవీ విరమణ చేసిన సందర్భంగా, హాస్టల్ ఆవరణంలో వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు అధ్యక్షతన అభినందన సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాన్సింగ్ మనోహర్ 39 సంవత్సరాలు సాంఘిక సంక్షేమ శాఖ లో పనిచేసి, విద్యార్థుల్ని క్రమశిక్షణతో ప్రయోజకులుగా తీర్చిదిద్దడంలో విశేష సేవలు అందించారని, ఎక్కడ పని చేస్తే అక్కడ పచ్చని చెట్లు పెంచడం వారికి అలవాటు. హాస్టల్ పరిసరాలను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచుతూ తోటి ఉద్యోగులతో సఖ్యతతో మెలుగుతూ నాలుగోవ తరగతి ఉద్యోగుల్లో ఒక మంచి పేరు తెచ్చుకున్నారని, అలాంటి మంచి వ్యక్తి ఈరోజు రిటైర్ కావటం కొంతవరకు బాధాకరం, అయినా ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో రిటైర్మెంట్ అనేది తప్పనిసరి కాబట్టి రిటైర్మెంట్ అనంతరం వారు ఆయురారోగ్యాలతో జీవించా



లని,... రిటైర్మెంట్ బెనిఫిట్స్ సంబంధించిన పేపర్స్ అన్ని ఇప్పటికే రెడీ చేసి వారికి ఇవ్వటం జరిగింది అని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు జి.బిక్కు, కార్యదర్శి కె.రమణ, ఖమ్మం డివిజన్ ఇన్చార్జి ఏ ఎస్ డబ్ల్యూ ఓ అబ్దుల్ రహూఫ్, నాలుగవ తరగతి ఉద్యోగుల హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కోడి లింగయ్య, ఎస్సీ ఎస్టీ శాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు డి.వసంతరావు, కార్యదర్శి కే. రాంప్రసాద్, అంజమ్మ ,స్థానిక వసతి గృహ సంక్షేమ అధికారులు ఎస్. వెంకట్ రెడ్డి, టీ.స్టాలిన్, యన్.విజయ, ఎం. విజయలక్ష్మి, జి . వరలక్ష్మి, నాలుగో తరగతి సిబ్బంది ఎస్.తిరుపతిరావు, జి.నరేష్, వెంకన్న, దుర్గారావు, ఝాన్సీ, మున్ని, మాన్సింగ్ బంధుమిత్రులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 2 నుండి 5 వరకు జరిగే కెవిపిఎస్ ఆవిర్భావ దినత్సవ వేడుకలను జయప్రదం చేయండి

### –కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పిలుపు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):–**
ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడుతున్న కెవి పిఎస్ ఆవిర్భావ వేడుకలను ఈనెల 2 నుండి 5వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ తెలిపారు. సోమవారం స్థానిక ఎన్నెస్పీ క్యాంపు లోని సంఘం జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం బొట్ల సాగర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మనోహర్ మాట్లాడుతూ, 1998 అక్టోబర్ 2న కెవిపిఎస్ ఏర్పడి 26 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా అక్టోబర్ 2 నుండి 5 వరకు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. సంఘం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు నిర్వహించిందని జస్టిస్ పున్నయ్య కమిషన్, ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని, స్మశాన వాటికల 1235 జీవోలను సాధించిందని ఆయన తెలిపారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఎస్సీ ఎస్టీ ఎట్రా చట్టాన్ని పటిష్టంగా అమలుకై పోరాడుతున్నదని పేర్కొన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు రక్షణ కల్పించాలని, పరువు హత్యలను అరికట్టాలని ఉద్యమాలు నిర్వహించిందన్నారు. చర్మకారుల, డప్పు కళాకారుల సమస్యల సాధన కోసం ఉద్యమించిందన్నారు. స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు దాటుతున్న నేటికీ గ్రామాల్లో, పట్టణాల్లో కుల వివక్ష విలయతాండమవుతుందని, వీటిని అరికట్టాల్సినటువంటి పోలీసులు, ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల ఇంకా దళితులపై దాడులు కొనసాగుతున్నాయని వారు విమర్శించారు. సంఘం ఏర్పడి 26 వసంతాలు అవుతున్న సందర్భంగా అక్టోబర్ 2 నుండి 5 వరకు జెండావిష్కరణలు విస్తృతంగా జరపాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ, నకిరకంటి చిరంజీవి, నరేష్, మునిగంటి యాదగిరి, తెల్లూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 3 నుండి 12 వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:–**
తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో దసరా పండుగను పురస్కరించు కొని ఈనెల 3 తేదీ గురువారం నుండి 12వ తేదీ గురువారం వరకు ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయని ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి,ఈవో కొత్తూరు జగన్మోహనరావు,ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ తెలిపారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ దసరా పండుగను పురస్కరించు కొని ప్రతి సంవత్సరం వలే ఈ సంవత్సరం కూడా ఆలయంలో శ్రీవారి బ్రహ్మో త్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నా మని తెలిపారు. 3తేదీ గురువారం తెల్లవారు జామున 5 గంటలకు సర్వాంగ అభిషేకం, స్వామివారికి నూతన వస్త్ర అలంకరణ,ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. సాయంత్రం నాలుగు4. 30 నిమిషాలకు స్వామివారు యాగశాల ప్రవేశం,సాయంత్రం 6:30 నిమిషాలకు స్థానిక శాసన సభ్యులు డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,నందిని దంపత ులు జ్యోతి ప్రజ్వలన చేయడంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. 4తేదీ శుక్రవారం అమ్మవారిని బాలా త్రిపుర సుందరి అమ్మవారిగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని అన్నారు. 6 తేదీ ఆదివారం అమ్మవారిని అన్నపూర్ణా దేవి అలంకారం చేసి నవగ్రహ హోమము నిర్వహిస్తారని,పద్మావతి అమ్మవారి ఆలయంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం ఉంటు ంద న్నారు. 7 తేదీ సోమవారం అమ్మవారిని శ్రీ మహాలక్ష్మి దేవిగా అలంకరణ చేసి శివాలయంలో ఏకాదశ రుద్రాభిషేకము,రుద్ర హోమములు నిర్వహిస్తా రని తెలిపారు. 8 తేదీ మంగళవారం అమ్మవారిని శ్రీ లలితా పరమేశ్వరి అలంకారం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి 11 గంటల నుండి మాన్య సుక్త హోమము నిర్వహిస్తారని తెలిపారు. 9వ తేదీ బుధవారం మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారిని సరస్వతి దేవి అలంకరణ చేసి సామూహిక చండీ హోమం నిర్వహిస్తారని తెలియజేశారు. 10వ తేదీ గురువారం దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారిని శ్రీ దుర్గాదేవిగా అలంకరణ చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు,చండీ హోమం జరుపుతారని,11వ తేదీ శుక్రవారం మహార్నవమి సందర్భంగా మహిషాసుర మర్దని అలంకారం చేసి చండీ హోమం నిర్వహిస్తారని అన్నారు. 12వ తేదీ గురువారం విజయదశమి సందర్భంగా అమ్మవారిని శ్రీ రాజరాజేశ్వరి దేవిగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు దసరా వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని వారు తెలిపారు. సాయంత్రం 5 గంటల నుండి ఆలయంలో శమీ పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి ఆలయంలో ప్రాతః కాల అర్చనలు,7 గంటల నుండి భక్తార్చనలు,విశేష పూజలు,ఆర్థిత సేవలు,9 గంటల నుండి గోపూజ, 10 గంటల నుండి భక్త కళ్యాణం,హోమములు, సాయంత్రం 5 గంటల నుండి ప్రతిరోజు వివిధ రకాలైన వాహనసేవలతో స్వామి వారి గిరిప్రదక్షిణ కార్యక్రమాలు ఉంటాయని భక్తులు ఈ కార్యక్రమాల్లో వేలాదిగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎం అనిల్, సూపరెంటెంట్ కే విజయ్ కుమారి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరు వరద బాధితులకు వనిత గ్రూప్ చేయూత



**వైరా.సూర్యమేజర్ న్యూస్:ు**
మున్నేరు వరద బాధితులకు వనిత గ్రూప్ ప్రతినిధులు అండగా నిలిచారు. సోమవారం వరదలతో సర్వస్వం కోల్పోయిన 15మంది వరధ బాధితులకు దుస్తులు, బియ్యం, నూనె, ఉల్లిగడ్డలు, గోదుమ పిండి , శానిటరి పాడ్స్, తదితర నిత్యావసరాల సరకులను సత్య మార్గం సంస్థతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వనిత గ్రూప్ ప్రతినిధులు గుడిమెట్ల రజిత, వైదేహి, హేమ, సత్యమార్గం సర్వీస్ సొసైటీ ప్రతినిధులు శ్రీలక్ష్మి, అనిత, మంజుల తదితరులు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా బావించి వరదలు వలన తీవ్రంగా నష్టపోయిన బాధితులకు మానవత్వంతో నెల రోజుల నుంచి సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు.

## టిపిటిఎఫ్ రూరల్ మండల అధ్యక్షుడుగా కృష్ణారావు

### –టిపిటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక




**ఖమ్మం, రూరల్ సూర్య (మేజర్ న్యూస్)**
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఖమ్మం రూరల్ మండల శాఖ సర్వసభ్య సమావేశము మండల కేంద్రంలో అధ్యక్షుడు పంజాల ఐలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పి నాగిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయులు పనిచేసే పాఠశాలను నిలబెట్టుకు ంటేనే,ప్రభుత్వ విద్య ఉంటుందని, ప్రభుత్వ విద్య వల్లనే సామాన్య ప్రజానీకానికి చదువు అందుతుందని, కాబట్టి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం కోసం ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. ప్రగతిశీల ఆలోచనలు కలిగిన ఉపాధ్యా యులు ఉన్నప్పుడే, సమాజంలో ప్రగతిశీల భావాలు, లౌకిక భావాలు వెల్లివిరుస్తాయని, శాస్త్ర సాంకేతిక విషయాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి జె పాండయ్య కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కె టి కృష్ణారావు, ఉర్లుగొండ మహేష్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా శైలజ,వీరబాబు, ఉపేందర్, రాధ, కార్యదర్శులుగా ఉపేందర్ రెడ్డి, రేణుక, అమర్ లాల్, ప్రభాకర్ ,ఉమాదేవి, జిల్లా కౌన్సిలర్లుగా జగన్నాథం, ఐలయ్య, హరి కిషన్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, సుజాత, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా వెంకట నరసింహారెడ్డి, సభ్యులుగా కోకిల, శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి అతిధులుగా హాజరైన జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి విజయ్ నూతన కమిటీని అభినందించారు. ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షురాలు ఉమాదేవి వ్యవహరించగా, పరిశీలకులుగా రాష్ట్ర కౌన్సిలర్ బి వీరబాబు వ్యవహరించారు. ఈ సర్వసభ్య సమావేశానికి మండలంలోని ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదంలో జరిగిన కల్తీ ఘటనను ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్ ఖమ్మం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**ఖమ్మం ,సూర్య బ్యూరో**
విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదంలో జరిగిన కల్తీ ఘటనకు జాతీయ స్థాయి ఆందోళన కార్యక్రమాలలో భాగంగా , రాష్ట్ర వ్యాప్త నిరసన ప్రదర్శన లకు (విశ్వహిందూ ( విహెచ్పి ) పరిషత్ ఖమ్మం పిలుపు మేరకు పాత బస్టాండ్ నుండి పాత కలెక్టర్ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నీ ప్లే కార్డులతో నిర్వహించారు . తిరుపతి లడ్డు వివాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి . హిందూ దేవాలయాలపై ప్రభుత్వ పెత్తనం వైదొలగాలి . దేవాలయాలలో అన్యమత ఉద్యోగస్తులను వెంటనే తొలగించాలి . అన్యాక్రాంతమైన దేవాలయ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలి ఈ నిరసన కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా హిందూ బంధువులందరూ హాజరయ్యారు వెంకటేశ్వర స్వామి పవిత్రతను కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో బొడ్ల మల్లికార్జున్,బోనాల రామకృష్ణ , నేరేండ్ల శ్రీనివాస్ , పసుమర్తి రవి , వేముల రాంబాబు , కదవెండి వేణు , శాస్త్రీ , బాలాజీ , లగడపాటి కృష్ణ , రాజు , శ్రీనివాస్ , బోడ్ల మల్లికార్జున్ , రాము , బాల్వంట్ , జయంత్ , కోనగంటి నాగమణి , కృష్ణ ప్రియ , లక్ష్మి , పద్మ , రమ మరియు వెంకటేశ్వర స్వామి భక్తులు , అయ్యప్ప భక్తులు , శివ భక్తులు , భజన మండలి సభ్యులు , వినాయక ఉత్సవ నిర్వాహకులు , దేవాలయాల కమిటీల సభ్యులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు .

సూర్య
మంగళవారం 01 అక్టోబర్ 2024

## అక్టోబర్ 3 ఖమ్మంలో జరుగు బహుజన బతుకమ్మను జయప్రదం చేయండి

**– బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాసరావు..**



**ఖమ్మం ,సూర్య బ్యూరో**

ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ అడ్వకేట్ తిరుమలలో అధ్యక్షతన విమ లక్క ఆధ్వర్యంలో ఖమ్మంలోని ఖానా పురం ప్రాంతంలో జరగబోవు బహుజన బతుకమ్మను జయ ప్రధాని కోరుతూ కరపత్ర ఆవిష్కరణ నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా పర్యావరణ పరిరక్షణ కొరకు రాష్ట్రవ్యాప్తంగా విమలక్క ఆధ్వర్యంలో జరుగు ఈ బహుజన బతకమ్మను ప్రతి ఆడబిడ్డ హాజరై జయప్రదం చేయవలసిన బాధ్యత ఉంది అన్నారు . అడ్వకేట్ ఉబ్బలపల్లి నిరోషా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నుంచి ఒకపక్క దొరసాని బతుకమ్మ నిర్వహిస్తుంటే తెలంగాణ బహుజన ఆడబిడ్డ బహుజన మహిళల స్థితిగతులు వివరిస్తూ గత 15 సంవత్సరాలుగా విమలక్క బహుజన బతకమ్మ నిర్వహించడం ఈ రాష్ట్రంలో ఒక విప్లవ ఆత్మక మార్పు కొనసాగుతుంది . బహుజన సంస్కృతిలో ప్రత్యామ్నాయంగా జరిగే ఈ బహుజన బతుకమ్మ ను జయప్రదం చేయాలని అన్నారు . అడ్వకేట్ తిరుమల్ రావు మాట్లాడుతు మహిళల పట్ల జరుగు అత్యాచారాల కారణాల వెనక సంవత్సరాల నుండి కొనసాగుతున్న బ్రాహ్మణీయ మనువాద ఆలోచనలేనని . పైవర్ణాల స్త్రీలకు ఒక న్యాయం కింది దళిత బహుజన స్త్రీలకు మరొక న్యాయం జరుగుతుందని అందుకే బహుజన స్త్రీలు ఐక్యం కావలసిన అవసరం ఉందని. రాజకీయ వాటాకై బహుజన స్త్రీలు ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు పోడకండి రాంబాబు , ముదిరాజ్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు లింగన్న బోయిన లక్ష్మణ్, ప్రముఖ న్యాయవాది అద్దంకి నాగేశ్వరరావు, ప్రముఖ అడ్వకేట్లు పాల్గొన్నారు .

## ఆర్డీవోకి వినతిపత్రం అందించిన వీఆర్ఏ వారసులు



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

రెవెన్యూశాఖలో 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు వెంటనే నియామక ఉత్తర్వులు ఇవ్వాలని వీ ఆర్ఏ వారసుల సంఘ తల్లాడ మండల అధ్యక్షుడు ఎస్.కె మొహిద్దిన్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన తల్లాడ,కల్లూరు, పెనుబల్లి,వేంసూర్, వీఆర్ఏ వారసుల సంఘ సభ్యులతో కలిసి కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కి వినతి పత్రా న్ని అందజేశారు. వెంటనే జీ.వో.ఏం.ఎస్.నెం 81,85 ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గత ప్రభుత్వం 3,797మంది 61 ఏళ్లు పైబడిన వారి వారసులకు ఉద్యోగ నియామకం కోసం జీవో నెంబర్ 81,85 జారీ చేసిందని,ఈ జీవోలపై స్టే ఉన్న కారణంగా నియామక ఉత్తర్వులు ఇవ్వలేదనీ వారు గుర్తు చేశారు.హైకోర్టులో జీవో నెంబర్ 81పై ఉన్న స్టేను ఎత్తివేసిందని చెప్పారు.20,555 మందిలో 16,758 మంది వివిధ శాఖల్లో వారి అర్హతను బట్టి నియామక ఉత్తర్వులు,ఐడీలు కూడా పొందారని వివరించారు. మిగిలిన 3,797 మందికి ఇప్పటివరకు ఎలాంటి నియా మక ఉత్తుర్వులూ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని వీఆర్ఏల వారసులకు నియామకాలు చేపట్టాలని కోరారు.81,85 జీవో ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసుల వివరాలు సీసీఎల్ఏ ఆదేశాల మేరకు తహసీల్దారు కార్యాలయాల నుంచి కలెక్టరేట్లు డేటాను సేకరించిందని చెప్పారు. వారసుల వివరాలలో భాగంగా జీవో ప్రకారం విద్యార్హతలు సర్టిఫికెట్లు, ఫ్యామిలీ నెంబర్,నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు, అఫిడవిట్,కుల, ఆధాయ ,నివాస ధ్రువ పత్రాలు ప్రభుత్వానికి సమర్పించారని కానీ నెలలు గడిచినా వీఆర్ఏ వారసులకు నియామక ఉత్తర్వులు జారీ చేయలేదని వారి ఆవేదనను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రమేష్ ,శ్రీను, ఖాదర్ బాబు, జాన్మియా ,వెంకటేశ్వరరావు, యాకూబ్ పాషా ఉన్నారు.

## అక్టోబర్ 2 నుండి 5 వరకు జరిగే కెవిపిఎస్ ఆవిర్భావ దినత్సవ వేడుకలను జయప్రదం చేయండి

**-కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పిలుపు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):-**




ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడుతున్న కెవిపిఎస్ ఆవిర్భావ వేడుకలను ఈనెల 2 నుండి 5వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ తెలిపారు. సోమవారం స్థానిక ఎన్నెస్పీ క్యాంపు లోని సంఘం జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం బొట్ల సాగర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మనోహర్ మాట్లాడుతూ, 1998 అక్టోబర్ 2న కెవిపిఎస్ ఏర్పడి 26 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా అక్టోబర్ 2 నుండి 5 వరకు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. సంఘం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు నిర్వహించిందని జస్టిస్ పున్నయ్య కమిషన్, ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని, స్మశాన వాటికల 1235 జీవోలను సాధించిందని ఆయన తెలిపారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఎస్సీ ఎస్టీ ఎట్రా చట్టాన్ని పటిష్టంగా అమలుకై పోరాడుతున్నదని పేర్కొన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు రక్షణ కల్పించాలని, పరువు హత్యలను అరికట్టాలని ఉద్యమాలు నిర్వహించిందన్నారు. చర్మకారుల, డప్పు కళాకారుల సమస్యల సాధన కోసం ఉద్యమించిందన్నారు. స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు దాటుతున్న నేటికీ గ్రామాల్లో, పట్టణాల్లో కుల వివక్ష విలయతాండమవుతుందని, వీటిని అరికట్టాల్సినటువంటి పోలీసులు, ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల ఇంకా దళితులపై దాడులు కొనసాగుతున్నాయని వారు విమర్శించారు. సంఘం ఏర్పడి 26 వసంతాలు అవుతున్న సందర్భంగా అక్టోబర్ 2 నుండి 5 వరకు జెండావిష్కరణలు విస్తృతంగా జరపాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ, నకిరకంటి చిరంజీవి, నరేష్, మునిగంటి యాదగిరి, తేల్లూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీలలో చైతన్యం రావాలి!

**-ఆకృత్యాలపై బాణం ఎక్కుపెట్టండి!**

**-ధైర్యమనే ఆయుధాన్ని అందుకోండి!**

**-మహాసభలలో బుగ్గవీటి సరళ**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**




పకృతికి పర్యాయపదంగా, ఆకాశములో సగ భాగంగా వర్ణించబడే స్త్రీ వేద కాలం నుంచి పురుషాదిక్య ప్రపంచంలో అణిచివేతకు గురవుతూనే ఉందనీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో గల ఎస్ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా తల్లాడ మండల 6వ మహాసభలలో ముఖ్య అతిథిగా బుగ్గవీటి సరళ పాల్గొని మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వాలు ఎన్నో కఠిన తరమైన చట్టాలు చేస్తున్న ప్రతిరోజు ఏదో ఒక మూలన కామాంధుల చరలో ఆడవాళ్ళు బలవుతూనేఉన్నారనీ,ప్రతి మహిళ జీవితంలో వెలుగులు పూయాలంటే ఆత్మవిశ్వాసం ఉండాలనీ ఆమె సూచించారు. పురాణాల్లో సత్యభామ, కృష్ణుడితో కలిసి రణక్షేత్రంలో నరకాసురుని వధించి ఆడది అలా కాదు సబల అని లోకానికి చాటి చెప్పింది అని ఆమె గుర్తు చేశారు. అలాగే నేడు ఎంతటి క్లిష్ట పరిస్థితులైన ధైర్యంగా మహిళలు ఎదుర్కోవాలని, సమీస్ఫూర్తితో వ్యవహరించి విజయం సాధించాలని ఆమె పిలుపునిచ్చారు.నేటి సమాజంలో అసురులు అనేక రూపంలో ఉన్నారని వారి ఆట కట్టించాలంటే ప్రతి మహిళ సత్యభామల మారి వేధించే వారిని ఎదిరించి,ధైర్యమనే ఆయుధంతో, చట్టాలనే బాణాలుగా ఎక్కుపెట్టి యుద్ధం చేయాలని ఆమె సూచించారు.ఇంటికి దీపం ఇల్లాలు ఎలాగో దేశానికి వెలుగు స్త్రీజాతి అని గ్రహించవలసిన అవసరం సమాజానికి ఎంతో ఉందని ఆమె తెలియజేశారు.అనంతరం మహిళా సంఘం మండల కమిటీని,కుర్నవల్లి గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**మండల అధ్యక్షురాలిగా "మన్నె స్వరూప"**

కుర్నవల్లిలో జరిగిన ఐద్వా తల్లడ మండలం ఆరవ మహాసభలలో మహిళా సంఘ తల్లాడ మండల కమిటీనీ 15 మంది సభ్యులతో ఎన్నుకున్నారు.ఈ ఎన్నికలో మహిళా సంఘం మండల అధ్యక్షురాలిగా మన్నే స్వరూప,కార్యదర్శిగా శీలం పకీరమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అనంతరం 21 మంది సభ్యులతో కుర్నవల్లి గ్రామ కమిటీని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి,మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ, జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు రమణ, జిల్లా సహాయ కార్యదర్శి ప్రమీల,ముదిగొండ మండల కార్యదర్శి అరుణ,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## లడ్డు ప్రసాదం కల్తీ దోషులను శిక్షించాలి

**– తిరుపతి లడ్డు వివాదంపై హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ**

**వైరా.సూర్యమేజర్ న్యూస్:ు-**



తిరుమల లడ్డు ప్రసాదం అపవిత్రం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలంటూ వైరా హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో భక్తులు సోమవారం ప్రాయశ్చిత్త నిరసన పాదయాత్ర చేపట్టారు. వైరా కోదండ రామాలయం నుండి మధిర రింగ్ రోడ్డు సెంటర్ బస్టాండ్ సెంటర్ వరకు హిందూ బంధువులందరూ నీరసన ర్యాలీ చేపట్టారు. హిందూ చైతన్య వేదిక నిర్వాహకులు మాట్లాడుతూ హిందూ దేవాలయాలపై ప్రభుత్వ పెత్తనం వైదొలగాలని పూజ్య పీఠాధిపతులు స్వామీజీలు ఆధ్యాత్మిక మరియు సామాజికవేత్తలతో ధార్మిక పరిషత్ ను ఏర్పాటు చేసి దేవాలయాల వ్యవస్థను నిర్వహించాలని కోరారు దేవాలయాల్లో అన్యమత ఉద్యోగస్తులను వెంటనే తొలగించాలని అన్యాక్రాంతమైన దేవాలయాల భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని దేవాలయ స్థిర చర ఆస్తులనుపరిరక్షించాలని వారు కోరారు.దేవాలయ వాణిజ్య సముదాయలలో దుకాణాలను హిందువులకు ఇవ్వాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం దేవాలయాల్లో పూజ ప్రసాదాల తయారీకి వినియోగిస్తున్న వస్తువులపై అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించాలని హిందూ చైతన్య వేదిక కోరింది. తిరుమల తో పాటు వివిధ దేవాలయాలు తిష్ట వేసిన అన్యమతస్తులను ప్రభుత్వాలు జోక్యం చేసుకొని తొలగించాలని వారి డిమాండ్ చేశారు. ఆధ్యాత్మిక చింతన కలిగిన భక్తి భావంతో ఉన్న వారినే ఉద్యోగులుగా కొనసాగించాలని కోరారు. ఇరు ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో వనమా విశ్వేశ్వరరావు వైరా హిందూ చైతన్య వేదిక సభ్యులు గ్రంధి లక్ష్మీ నరసయ్య పైడిపల్లి జగన్మోహన్ రావు మిట్టపల్లి రాఘవరావు కొండపల్లి రాజారావు సంపసాల వరదరాజు దావులూరి దినేష్ చెరుకూరి శ్రీనివాసరావు మోరిశెట్టి జనార్దన్ అనుమోలు భాస్కరరావు మిట్టపల్లి వెంకటరమణ మిట్టపల్లి కిరణ్ తాటికొండ రాము లోకా వేణు మిట్టపల్లి రాజ్యలక్ష్మి నూకల అన్నపూర్ణ రంగావాసవి గజ్జల మణి పైడిపల్లి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో సినీ నటుల సందడి

### గ్యాంగ్ స్టర్ ట్రైలర్ ఆవిష్కరణ

### హీరో చంద్రశేఖర్ రాథోడ్‌ను సత్కరించిన ఎమ్మెల్యేలు

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో సినీ నటులు సందడి చేశారు. వైల్డ్ వారియర్ ప్రొడక్షన్స్ బ్యానర్ లో ఖమ్మం జిల్లా వాసి అయిన చంద్రశేఖర్ రాథోడ్ హీరోగా తన స్వీయ దర్శకత్వంలో రూపొందించిన సినిమా గ్యాంగ్ స్టర్. అక్టోబర్ 25 న థియేటర్లలో విడుదల కాబోతున్న గ్యాంగ్ స్టర్ సినిమాతో చంద్రశేఖర్ రాథోడ్ హీరోగా తొలి పరిచయం కానున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే రామ్ దాస్ నాయక్ ను కొత్తగూడెంలో కలుసుకొని ఎమ్మెల్యే ల చేతుల మీదుగా ట్రైలర్ ఆవిష్కరించారు. ట్రైలర్ వీక్షించిన ఎమ్మెల్యేలు ట్రైలర్ అద్భుతంగా ఉందని సినిమా తప్పకుండా విజయవంతం అవుతుందని ఆకాంక్షించారు. హిట్టు ఫ్లాపులతో సంబంధం లేకుండా రానున్న రోజుల్లో మరిన్ని



సినిమాలలో నటించి దర్శకత్వం చేయాలని సూచించారు. గ్యాంగ్ స్టర్ సినిమాను అద్భుతంగా దర్శకత్వం వహించిన హీరో చంద్రశేఖర్ రాథోడ్ ను ఎమ్మెల్యేలు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు పూనమ్ రాయ్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె షాబీర్ పాషా, బాలకృష్ణ, గోపి, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే బాధితులు మంత్రికు వినతి

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రమైన టేకులపల్లి లోనిబోడు ఎక్స్ రోడ్ లో నేషనల్ హైవే వై జంక్షన్ ఆర్ అండ్ బి వెడల్పు ప్రక్రియలో భాగంగా ఇండ్లు కోల్పోతున్న స్థానికులు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం. కనకయ్యతో కలిసి సోమవారం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిను కలసి వినతి పత్రాన్ని అందజేసినట్లు బాధితులు తెలిపారు. పది కుటుంబాలకు చెందిన బాధితులకు సంబంధించిన స్థలాలతోపాటు ,ఇండ్లు కోల్పోతున్నామని తెలిపారు. నేషనల్ హైవేకి సంబంధించిన ఈ ఇ,డిఇ అధికారులను పిలిపించి, అక్కడ జరుగుతున్న నష్టాన్ని వివరించడం చేశారని తెలిపారు. వరంగల్ నుండి భద్రాచలం వరకు నేషనల్ హైవే పనులు తొందరలోనే కొనసాగిస్తామని సంబంధిత అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కోరం సురేందర్, మండల



నాయకులు ఇస్లావత్ రెడ్యానాయక్, భద్రు నాయక్, మూడ్ సంజయ్ నాయక్, గడ్డం మధురెడ్డి, మోకాళ్ళ పోషాలు, భూక్యా సర్దార్ నాయక్, బాధితులు జి. కృష్ణర్జునరావు, వెంకన్న, అన్నారపు. వెంకటేశ్వర్లు, అలవాల శ్రీనివాస్, అంబాల మోహన్ బాబు, రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కరకగూడెం మండలంలో ఎమ్మెల్యే పాయం విస్తృత పర్యటన





### అధికారులతో సమీక్ష సమావేశాలు

**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సోమవారం విస్తృతంగా పర్యటించారు. దీనిలో భాగంగా చిరుమల్ల గ్రామ పంచాయతీ కేంద్రంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులతో ప్రజల సమక్షంలోనే మాట్లాడి ఆయా పంచాయతీ పరిధిలో గల గ్రామలలో ప్రభుత్వం ప్రారంభించిన గ్యారెంటీ పథకాలు ప్రజలకు చేరుతున్నాయా లేదా ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలియజేసారు. అలాగే పంచాయతీలలో నీటి సరఫరా , కరెంటు సమస్యల, ఇరిగేషన్ ఇలా అన్ని సమస్యలను అధికారుల దృష్టిలోకి తెచ్చి వారం లోగ అన్ని సమస్యలు పరిష్కారం చేయాలనీ అదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల పథకం, అలాగే కొత్త రేషన్ కార్డు ఇప్పించే కార్యక్రమం త్వరలోనే ప్రారంభం కానుందని అందరూ దరఖాస్తు లు చేసుకోవాలని, అర్హులయినా ప్రతీ ఒక్కరికి ఇప్పించే బాధ్యత తనదని చెప్పడం జరిగింది. అలాగే ప్రజలకి ఎలాంటి కష్టం రాకుండా అధికారులతో పనులు చేపిస్తూ ప్రభుత్వం చేపట్టే ప్రతీ పథకం అర్హులైన ప్రతీ ఒక్కరికి అందేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అన్ని శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మహారాజ్ అచ్చా

### దశ దిన కర్మలకు ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ యువ నేత అచ్చా నవీన్

**పినపాక సూర్య (మేజర్ న్యూస్)–**పినపాక మండలం తోగ్గూడెం పంచాయతీ గోపాలరావుపేట గ్రామంలో యువజన కాంగ్రెస్ పార్టీ స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ అచ్చా నవీన్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో గ్రామంలో కొద్దీ రోజుల క్రితం అనారోగ్యం తో భాద పడుతు మరణించిన గంప మంగమ్మ అంత్య క్రియలకు రూ 2000 లు, దశ దిన కర్మలకు రూ 5000 లు ఆర్థిక సహాయం అందించారు. అంతే కాకుండా సహాయం చేసి



వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరుపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమం లో పులుగుజ్జు లక్ష్మి, గాడుదుల సమ్మక్క, ఊడుగుల గౌరయ్య, పులుగుజ్జు సాంబశివరావు, పసల రాము, మార్తా మనోజ్, అచ్చా ప్రశాంత్, చింతల జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈడి దాడులకు భయపడేది లేదు



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దలపై కుట్ర చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పర్సా వెంకటేశ్వరావు (వెంకట్) అన్నారు.మండల కేంద్రంలోని పర్సా కాంప్లెక్స్ లో సోమవారం పర్సా వెంకట్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపిలో అబ్రతాభావం పెరిగింది అనడానికి రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబీకులపై జరుగుతున్న ఈడీ దాడులే నిదర్శనం అన్నారు. దేశంలో బీజేపీ పార్టీపై వ్యతిరేకత వ్యక్తం అవుతున్న వేళ కాంగ్రెస్ నేతలను భయాందోళన గురి చేసేందుకే ఈడీ దాడులు బిజెపి పెద్దలు చేపిస్తున్నారని ఆరోపించారు. బడుగు బలహీన వర్గాల ఆత్మీయ బంధువు మంత్రి పొంగులేటి శీనన్న పై ఎన్నిసార్లు దాడులు చేసిన ఆయన అనుచరుగణాన్ని ప్రజాసైన్యాన్ని భయపెట్టలేరన్నారు. కాళేశ్వరం సహా అనేక అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్గా ఉన్న కేసీఆర్ అనుకూలపై మోడీ ఈడిని పంపాలని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు వేముల రమణ, మరకల లక్ష్మారెడ్డి ,మల్లెల నరసింహారావు, దుబ్బాకల రాము, ఇనపనూరి జమలయ్య, చింతం నరసింహ, కట్టం శివ, లాకావత్ రాజు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా పార్క్ బిజెపి రైతు దీక్ష లా పాల్గొన్న చిలుకూరి రమేష్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను ఎలాంటి ఆంక్షలు విధించకుండా అమలు చేయాలని బిజెపి శాసన సభా పక్ష నేతల ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు హైదరాబాదు ఇందిరా పార్క్ లో రైతు దీక్ష చేపట్టారు. ఈ దీక్షా కార్యక్రమంలో బిజెపి కిసాన్



మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ 2 లక్షల రుణమాఫీని రైతులందరికీ వర్తింప చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో రైతులకు పంటలకు పెట్టుబడి సాయం రైతు భరోసా రూ 15 వేలు వెంటనే అందించాలని, కౌలు రైతులకు రూ 12 వేలు, వ్యవసాయ కూలీలకు రూ 12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. రైతుల పంటలకు ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.

# మైనారిటీ గురుకుల సిబ్బంది వేతనాలు విడదల చెయ్యండి

### మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా

**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** మైనారిటీ గురుకులాల్లో పని చేస్తున్న బోధన, బోధనేతర ఉద్యోగుల జీతాలను వెంటనే విడుదల చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 203 మైనారిటీ గురుకుల పాఠశాలలతో పాటు 203 మైనారిటీ గురుకుల కళాశాలలలో సుమారు 4000 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరికి గత రెండు నెలల నుండి జీతాలు విడుదల చేయలేదని దీని కారణంగా



ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, దసరా పండుగ సమీపిస్తున్నందున మైనారిటీ గురుకుల సిబ్బంది జీతాలను విడుదల చేయ్యాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని మైనారిటీ గురుకుల కార్యదర్శితో పాటు ముఖ్యమంత్రికి లేఖ రాయటం జరిగిందన్నారు.

# బలవన్మరణానికి యత్నించిన భార్యాభర్తలు



**ఇరువురి పరిస్థితి విషమంగా ఉందన్న కుటుంబ సభ్యులు**

**ఉద్యోగం పేరిట రూ 15 లక్షలు మోసపోయిన రత్నకుమార్**

**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)** – ఉద్యోగం ఇప్పిస్తానని ఓ వ్యక్తి చెప్పిన మాయ మాటలు నమ్మిన మండల పరిధిలోని సాయిరాం తండా కు చెందిన హలవత్ రత్న కుమార్ పార్వతి దంపతులు కలుపు మందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.రత్న కుమార్ దంపతులు ఇద్దరు గత కొంతకాలంగా కొత్తగూడెం నివాసం ఉంటూ ఓ షాపింగ్ మాల్ లో సేల్స్ మెన్స్ గా పనిచేస్తున్నారు.ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని ఓ వ్యక్తి చెప్పిన మాయ మాటలను నమ్మిన రత్నకుమార్ సుమారు రూ 15 లక్షలు వరకు అప్పుచేసి ఆ వ్యక్తికి ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రూ 15 లక్షలు తీసుకున్న వ్యక్తి ఉద్యోగం ఇప్పించలేదని, ఇచ్చిన డబ్బులను తిరిగి ఇవ్వకుండా ఉడాయించాడని తెలిపారు.లక్షల రూపాయలు పోగొట్టుకున్న రత్న కుమార్ దంపతులు మోసపోయామని గ్రహించి, అప్పుల బాధతో పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారని కుటుంబ సభ్యులు తెలిపారు. కొత్తగూడెం వైద్యులు పరిస్థితి విషమించిందని తెలపడంతొ రత్నకుమార్ దంపతులను హైదరాబాద్ నిమ్స్ కు తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

# మహిళపై దాడి చేసిన ముగ్గురిపై కేసు నమోదు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–** మహిళపై దాడి చేసి గాయపరిచిన ముగ్గురి పై జూలూరుపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి వివరాలు ప్రకారం జూలూరుపాడు న్యూ కాలనీకి చెందిన పప్పుల రాణి అనే మహిళను తమ ఇంటి ఎదురుగా నివాసం ఉండే ప్రసన్న కుమార్, భార్య రమాదేవి, కుమారుడు రవి బాబు అనే ముగ్గురు కలిసి అకారణంగా అసభ్య పదజాలంతో దూషిస్తూ కర్రతో కొట్టి, కొడవలితో తల పై బలంగా కొట్టారని తెలిపారు. బాధితురాలు పప్పుల రాణి ఫిర్యాదు మేరకు ఆమెపై దాడి చేసిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచండి

**పెండింగ్ సమస్యలు పరిష్కరించండి!**

**ఎస్సికేఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో కాంట్రాక్టు కార్మికులు ఆందోళన.**




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణిలో ఉన్న 25వేల మంది కాంటాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని, ఇఎస్ఐ తక్షణం అమలు చేయాలని, పెండింగ్ సమస్యల పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి సి,ఎండి కి సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సింగరేణి కాంటాక్ట్ కార్మికులు సోమవారం హైదరాబాదులోని స్టేట్ లేబర్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. కనీస వేతన జీ.ఒ లను తక్షణమే విడుదల చేయాలని,రూ 26 వేలు కనీస వేతనం ఇవ్వాలని , సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని స్టేట్ లేబర్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం హైదరాబాదులోని సింగరేణి భవన్ కు వెళ్లి సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కి వినతి పత్రాలను, సి ఎండి లేక పోవడంతో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భాస్కర్ కి అందించడం జరిగింది. కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లాభాల బోనస్ రూ 5000 ఎటువంటి శత్రువులు లేకుండా ఓబి, నర్సరీలో కోల్ ట్రాన్స్ పోర్ట్ తో సహా అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు అందజేయాలని, సింగరేణి యాజమాన్యం ఇఎస్ ఐ కి చెల్లించాల్సింది 6 నెలల అడ్వాన్సును వెంటనే చెల్లించి ఇఎస్ఐ సదుపాయం వెంటనే ప్రారంభించాలన్నారు. 2022 లో జరిగిన ఒప్పందంలో పెండింగ్ ఉన్న అంశాలను అమలు చేయాలని, కన్వెయన్స్ డ్రైవర్లకు యాజమాన్యం చెల్లిస్తున్న వేతనాలను నేరుగా అందించాలని , నర్సరి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని , తదితర సమస్యలపై వినతి పత్రాలను అందజేయడం జరిగింది. వినతి పత్రాల పై స్పందించిన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ భాస్కర్ గారు సమస్యలను సీ, ఎం. డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం ( ఎస్ సి కే ఎస్ ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గట్టు మహేందర్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు సభ్యులు, రవివర్మ రాజేష్ , సతీష్ తదితరులు నాయకత్వం వహించారు.

# నూతన ధ్వజస్తంభానికి భారీ విరాళాలు



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాచలం గోదావరి తీరాన వెలిసిన శ్రీ వల్లి దేవసేన సుబ్రమణ్య స్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంభా స్థాపనకు చేయూతగా దాతలు నిలిచారు. ఆలయం ముందు ధ్వజస్తంభం ఎందుకు స్థాపిస్తారో ఆలయ పూజారి వివరంగా తెలియజేశారు. ధ్వజస్తంభం చుట్టూ ప్రదర్శనం చేసిన తర్వాత దైవ దర్శనం చేసుకోవటం ఆచారమని, ధ్వజస్తంభం దగ్గర కొట్టే గంటను బలి అంటారని తెలిపారు. ఒకప్పుడు అడవిలో దారి తప్పిన బాటసారులకు ఎత్తున కనిపించే ధ్వజస్తంభ దీపాలే దారి చూపించేవని వాటి ఆధారంగా ఏ గుడినో, ఏ పల్లెనో, చేరుకొని ప్రజలు అక్కడ తలదాచుకునేవారని తెలిపారు. ఇప్పుడు అవసరం లేకపోయినా కార్తీక మాసంలో ప్రజలు ధ్వజస్తంభం మీద ఆకాశదీపం వెలిగించి మహాదాత మయూర ధ్వజనీ గౌరవిస్తున్నారు. ఆలయం అనే దేహానికి గర్భాలయాన్ని ముఖంగాను, ధ్వజస్తంభాన్ని హృదయం గాను పోలుస్తారన్నారు. ఆలయ ప్రాకారాలు చేతులు వంటివని, నిత్య హారతులు జరిగే దేవాలయాలలో షోడశోపాచార పూజా విధానం జరగాలంటే ధ్వజస్తంభం తప్పనిసరని వివరించారు. ఆలయానికి మూలవిరాట్ ఎంత ముఖ్యమో ధ్వజస్తంభం కూడా అంత ముఖ్యమని సుబ్రహ్మణ్య ఆలయ పూజారి వివరంగా వివరించారు. ఆలయం నిర్మాణం కోసంఅభివృద్ధి కోసం పూజారి ఎంతగానో పాటుపడుతున్నారు. ధ్వజస్తంభాల స్థాపనకు కూడా ఆయన ఎంతగానో కృషి చేస్తున్నారు. ధజస్తంభ స్థాపనకు భక్తులు భారీ విరాళాలు అందజేశారు. కనకమెడల రామకోటేశ్వరరావు రూ 200,116, సాగర్ రూ 50,116 లను విరాళాలిచ్చి స్థాపనలో ఇతరులు విరాళాలు ఇచ్చి భాగస్తులయ్యారు.

# మహా ధర్నా విజయవంతం







**ధర్నాను అడ్డుకున్న ఎస్ అండ్ పిసి, పోలీసులు**

**సిఎంపిఎఫ్ పెట్టుబడిలో జరిగిన అవినీతి పై సిబిఐ విచారణ చేయాలి**

**ఆర్థిక పరిస్థితి, నికర లాభాల, కార్మికుల లాభాలవాటాపై శ్వేతపత్రం విడుదల చేయాలి**

**ఏబికేఎంఎస్ కార్యదర్శి మాధవ నాయక్**

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** అఖిల భారతీయ ఖాధాన్ మజూర్ సంఘ్ – బిఎంఎస్ పిలుపు మేరకు అప్పాని శ్రీనివాస్ అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి సారంగపాణి సారథ్యంలో కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ రెండు గేట్ బంద్ చేసి మహా ధర్నా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బి ఎం ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ధర్నాను సింగరేణి సెక్యూరిటి ఆఫీసర్ పోలీసుల సహాయంతో విఫలం చేయడానికి ప్రయత్నం చేశారు. అయిన పెద్ద సంఖ్యలో బిఎంఎస్ కార్యకర్తలు ఎద్దురోడ్డి ధర్నా ను కార్మికులు జయప్రదం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఏబికేఎంఎస్ కార్యదర్శి, జేబిసిసిఐ సభ్యులు, సి పి ఆర్ ఎం ఎస్ –ఎన్ ఈ పి. మాధవ నాయక్ పాల్గొని మాట్లాడుతూ సి ఎం పి ఎఫ్ పెట్టుబడిలో జరిగిన అవినీతి పై సి బి ఐ విచారణ జరిపి, దోషులను కఠినంగా శిక్షించి, నష్టపోయిన రూ 1000 కోట్ల సి ఎం పి ఎఫ్ నిధులను రికవరి చేయాలిని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సింగరేణినీ ఆర్థికంగా నష్ట పరుస్తుందని ఆరోపించారు.సింగరేణికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్కో, జెన్కో నుండి రావలసిన రూ 32, 692 వేల కోట్ల బకాయిలను చెల్లించకపోవడం వలన నికర లాభాలనుండి సంస్థ విస్తరణకు, అభివృద్ధికి రూ 2289 కోట్లు పక్కకు పెట్టి కార్మికుల లాభాల వాటా తగ్గించారని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఆర్థిక పరిస్థితి, నికర లాభాలు, కార్మికుల లాభాలవాటాపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల గుర్తింపు ఎన్నికల్లో కాంగ్రెస్ మంత్రులు ఐఎన టియూసి , ఏఐటియూ సి నాయకులు ఇచ్చిన వాగ్దానాలు నేరవేర్చాలని,. కార్మికులకు సొంత ఇంటి పథకము లో భాగంగా 2 గుంటల ఇంటి స్థలం ఇవ్వాలని, ఇన్కం ట్యాక్స్ రియంబర్స్మెంట్ అమలు చేయాలని డిమాండ్ చేసారు.కొత్తగూడెం, రామగుండం, శ్రీరాంపూర్, భూపాలపల్లి ఏరియాలలో సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, కేంద్రియ విద్యాలయాలు ఏర్పాటు చేయాలన్నారు. మైనింగ్ సేఫ్టి చట్టాలను ఎస్ ఓ పిలను విధిగా అమలుపరచాలనీ, సింగరేణిలోని సేఫ్టి కమిటిలలో జెబిసిసిఐ సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలనీ, అన్ని క్యాటగిరి క్యాడర్ స్కిం లను సవరించి మెరుగు పరచాలనీ అంతేకాదు సింగరేణిలో (ఐ ఆర్ ) చెక్ ఆఫ్ సిస్టమ్స్ , కార్మిక సభ్యత్వ వెరిఫికేషన్ పద్ధతిని కోల్ ఇండియా మాదిరిగా అమలు చేయాలని కోరారు. బదిలీ వర్కర్ (సింగరేణిలో మాత్రమే అమల్లో ఉంది) డిజిగ్నేషన్ రద్దు చేయాలని , జనరల్ మజ్దూర్, మైనింగ్ సర్దార్, ఓవర్మేన్, డేటా ఏంట్రి ఆపరైటర్ వంటి డిజిగ్నేషన్ల బదులుగా గౌరవ పరమైన డిజిగ్నేషన్లగా మార్చాలనీ పేర్కొన్నారు.సింగరేణి లోని కాంట్రాక్ట్ కార్మికులకు హైపర్ కమిటి వేతనాలు, పి ఎల్ ఆర్ బోనస్, సామాజిక భద్రత, కుటుంబ సభ్యులకు వైద్యసేవలు, సెలవులు అమలు చేయాలన్నారు. బొగ్గుగని ఉద్యోగులకు పెన్షన్ ఫండ్ పై ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ 1600ల వేతనం పైన 1.16 శాతం నిధులను పెంచి ఇతర సంస్థల ఉద్యోగులకు వర్తించే ఈపిఎఫ్ తరహాలో పెన్షన్ స్కీమ్ మాదిరిగానే సం? రూ 15000వేల వేతనం పైన 1.16 శాతం ఇవ్వాలనీ పేర్కొన్నారు. సిపిఆర్ ఎంఎస్ – ఎన్ ఈ సభ్యులకు కోల్ ఇండియా మాదిరిగా ఓపి వైద్యసేవలకై ప్రతి సంవత్సరము రూ 50వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు బి.రాంసింగ్, శ్రీనివాసులు, యూనియన్ కార్యదర్శి వినయ్, మదాసి రవీందర్, చీఫ్ ఆర్గనైసింగ్ సెక్రెటరీ, టిఎస్ పవన్ కుమర్, ప్రదీప్, కె మహేష్, సతీష్, సుజెందర్ మల్లేష్ లీలా కృష్ణ, లట్టి జగన్ మోహన్, ఏరియా ఉపాధ్యక్షులు జివి కృష్ణారెడ్డి, మొగిలిపాక రవి, సృజన్, వడ్డేపల్లి కుమార్,ఉట్ల గణేశ్, లీలా కృష్ణ, సంగం చందర్ కాంట్రాక్టు మజ్దూర్ సంఘ్ ప్రధాన కార్యదర్శి ఐ నాగేశ్వరావు ఉపాధ్యక్షురాలు దొడ్డి నిర్మల, తదితరులు, వివిధ ఏరియాలో నుంచి వచ్చిన బిఎంఎస్ కార్యకర్తలు కాంట్రాక్ట్ వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీనియర్ నేత కొయ్యల అచ్యుతరావుకు మాట ఇచ్చి తప్పిన మహానేతలు

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – 30 సంవత్సరాలు రాజకీయ జీవితం కలిగి మచ్చలేని నాయకుడిగా ఎవరికి హాని చేయని ఆదర్శ మూర్తి గా పేరు గడించిన మండల సీనియర్ నాయకుడు గిరిజన (నాయకపోడు ) వర్గానికి చెందిన కొయ్యల అచ్యుతరావుకు దమ్మపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని కట్టబెడతామని మాట ఇచ్చి, మండలంలో షికారు చేసిన అదే మాటను తప్పిన మహానేతలు అదే మాటను తూచ్ అంటూ నేడు కొట్టి పారేయడం కొయ్యల అచ్యుతరావు స్నేహితులు శ్రేయోభిలాషులు అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. దాదాపుగా కొయ్యల అచ్యుతరావుకే ఖరారైన మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇప్పుడు మండలంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడికి ఇస్తున్నారనే మాట బలంగా ఇనపడటంతో కొయ్యల అభిమానులు గొల్లుమంటున్నారు. మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి గురించి ప్రస్తావిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ (నాయకపోడు) వర్గానికి చెందిన సీనియర్ నాయకుడు పేరు ఖరారు చేస్తున్నట్లు ఆయన బహిర్గతం చేయటంతో కొయ్యల అచ్యుతరావుకు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి దక్కే పరిస్థితి లేదని తేటతెల్లమయింది. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు లెజెండ్రీ తుమ్మల నాగేశ్వరరావు కు అతి సన్నిహితుడైన కొయ్యల అచ్యుతరావు కే మార్కెట్ యార్డ్ పీఠం దక్కుతుంది అనుకున్న తుమ్మల వర్గీయులకు కూడా మార్కెట్ యార్డ్ పదవి ప్రశ్నార్థకారంగా మారింది. గతంలో ఎన్నో పదవులను అలంకరించిన కొయ్యల అచ్యుతరావు ఏనాడూ ఏ పదవి కావాలని పదవులు కోసం పాకులాడే వ్యక్తి కాదని నేడు మండలంలో తలపండిన రాజకీయ నాయకులకు తెలుసు. అయినప్పటికీ ఆశలు కల్పించి నమ్మకాన్ని ఆగం చేసిన కొంతమంది మహానేతలు నేడు మొహం చాటు వేయడం దురదృష్టకరం. అసలే వర్గపోరుతో రగిలిపోతున్న ప్రధాన నాయకులు కార్యకర్తలను ఎలా బొజ్జగించాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్న ఎమ్మెల్యే జారేకు మార్కెట్ యార్డ్ చైర్మన్ పీఠం మరో కొత్త సమస్య తెచ్చి పెట్టనుంది. నియోజకవర్గంలోని ప్రధాన ప్రభుత్వ పీఠాలను, నామినేటెడ్ పదవుల పేర్లు సూచించే హక్కు ఎమ్మెల్యేకు ఉన్నప్పటికీ మండలంలో ఉన్న వర్గ విభేదాలకు ఏ పదవి అయినా మాకు కావాలంటే.. మాకు కావాలని.. చాప కింద నీరులా పాక్కుంటూ ఎవరి ప్రయత్నాలు వారు చేయటం ఎవరి నాయకుడు వారికి భరోసా కల్పించడం తో ఏ పదవి ఎవరిని వరిస్తుందో అర్థం కాని అయోమయ పరిస్థితిలో అగ్ర నాయకులు కార్యకర్తలు గందరగోళం లో కొట్టి మిట్టు ఆడుతున్నారు. ఏ పదవి అయితేనే మన పార్టీ వారికే వచ్చింది కదా అనే నినాదం లేని నిస్సాయితలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికల సమయం దగ్గర పడటంతో ఇటువంటి మాట ఇచ్చి తప్పటాలు. వర్గ విభేదాలు... పార్టీకి శాపంగా మారే అవకాశాలు మెండుగా ఉన్నాయంటూ సీనియర్ రాజకీయ నాయకులు అభిప్రాయ పడుతున్నారు. ఏదిఏమైనాప్పటికీ సీనియర్ నేత, స్నేహశీలి, కొయ్యల అచ్యుతరావు ను ఇలా అవమానించడం సరికాదని ఆయన అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# షేర్ క్యాపిటల్ లాభాలు ఎస్.సి ఎస్, పీసీ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సభ్యులకు పంపిణి





కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం కార్పొరేట్ ఎస్.సి ఎస్, పీసీ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ 2023 నుండి 2024 సంవత్సరమునకు షేర్ క్యాపిటల్ పై వచ్చిన లాభాలు ఎస్.సి ఎస్, పీసీ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సభ్యులకు పంచడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన జి.ఎం (సెక్యూరిటీ ) కె.శ్రీనివాస్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ లీడరు కోనేరు సత్యనారాయణ (చిన్ని), డిప్యూటీ జిఎం వేణుమాధవ్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్ వారి సమక్షంలో డివిడెండ్ సొసైటీ సభ్యులకు పంచటం జరిగినది. సొసైటీ గురించి జి .ఎం (సెక్యూరిటీ ) సొసైటి 49 సంవత్సరముల నుండి అత్యున్నతమైన సేవలు అందిస్తూ కార్మికులకు పిల్లల చదువులకు, పెండ్లిలకు, వారి కుటుంబ అవసరములకు పొదుపుగా వినియోగించుకోవాలని సింగరేణిలో మంచి లాభాలలో నడుస్తున్న సొసైటికి మా తరపు నుండి కూడా సహాయ సహకారాలు ఉంటుందని జి .ఎం (సెక్యూరిటీ ) అన్నారు. ముఖ్య అతిదిగా విచ్చేసిన కోనేరు సత్యనారాయణ (చిన్ని) మాట్లాడుతూ సింగరేణి కార్మికుల కుటుంబాలకు ముఖ్యముగా మాజీ మంత్రి స్వర్గీయ కోనేరు నాగేశ్వర రావు అనుబంధం ఉండేది. కొత్తగూడెం కార్పొరేట్ ఎస్, పీసీ కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్లు తనను ముఖ్య అతిదిగా ఆహ్వానించినందుకు సొసైటీ డైరెక్టర్లు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా 49 సంవత్సరముల నుండి ఈ సొసైటి రిమార్కు లేకుండా మంచి లాభాలతో నడిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సొసైటిలో రూ.5, లక్షల నుండి రూ.6,లక్షల 50వేలు పెంచినందుకు సొసైటీ సభ్యులు వినియోగించుకోవాలన్నారు. సొసైటి డైరెక్టర్స్ ముఖ్య అతిథులను సన్మానించటం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ (సొసైటీ) బందేల విజేందరు, గౌరవ అధ్యక్షుడు ఎన్.వి.రమణ, ట్రెజరర్ ఏం.శ్రీను, డైరెక్టర్లు కె.లక్ష్మినారాయణ, జి.రేష్మ, సీనియరు కాంగ్రెస్ నాయకులు జె.బి.మోహన్, ఎస్,పీసీ కోపరేటివ్ సొసైటీ కొత్తగూడెం కార్పోరేట్ మాజీ ప్రెసిడెంట్ ముప్పాని సోమిరెడ్డి, అంతోటి పాల్, కృష్ణ, సామంతుల శంకర్, కుదురుపాక రాజేంద్ర ప్రసాద్, పోతూ రవి హాజరు అయి దిగ్విజయం చేసారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు హాజరు అయినారు.

# వెలుగువనజ్యోతి వివో కు ముగ్గుల పోటీలో మొదటి బహుమతి

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– స్వచ్ భారత్ మిషన్ (గ్రామీణ), స్వచ్ఛత హి సేవ 2024 సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగే కార్యక్రమాలలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఆధ్వర్యంలో మహిళలకీ స్వచ్ఛత హి సేవ పై ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 200 మదికి పైగా మహిళలు ఈ పోటీల్లో పాల్గొనటం జరిగినది.ఈ కార్యక్రమానికి స్వయం సహాయక సంఘ మహిళలు, మెప్మా మహిళలు. ఐసిడిఎస్ మహిళలు ఐ డి ఓ సి లో ఉన్న మహిళా ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ ముగ్గుల పోటీ అనేది స్వచ్ఛతే సేవ, స్వచ్ఛదనం పచ్చదనం అమ్మ పేరు మీద మొక్క, తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానం, ఎరువు తయారీ విధానం, ప్లాస్టిక్ నిర్మూలన తిరస్కరించడం,తగ్గించడం, పునర్వినియోగం పైన, మరుగుదొడ్డి నిర్మాణం వాడకం పై అవగాహన ఇంకుడు గుంతల నిర్మాణం ఉపయోగాలు మీద ముగ్గులు వేయడం జరిగినది. ఈ కార్యక్రమానానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ భద్రాద్రి కొత్తగూడెం విచ్చేసి ముగ్గుల పోటీలలో బహుమతి పొందిన మొదటి, రెండవ, మూడవ స్థానాల గెలుపొందిన మహిళలకు, అయిదుగురు కన్సోలేషన్ విన్నర్స్ కి



పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకి సుమారుగా 150 మంది కి బహుమతులు జ్యూట్ బాగ్స్ ను ప్రధానం చేయడంజరిగింది. మొదటి స్థానంలో వెలుగు వనజ్యోతి వివో చుంచుపల్లి మండలం, రెండవ స్థానంలో సుజాతనగర్ మండలం, మూడవ స్థానంలో కొత్తగూడెం, ఇల్లందు మునిసిపాలిటీ గెలుపొందారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సిగ్నేచర్ క్యాంపెయిన్ సెల్ఫీ పాయింట్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యా చందర్ ఏపీఎంలు సీసీలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# దసరా పండగకి ఊరెళ్తున్నారా..?

## సైబరాబాద్ పోలీసులు హెచ్చరిక




హైదరాబాద్, : దసరా పండగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లేవారికి సైబరాబాద్ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. పండగ వేళ ఊరెళ్తే తప్పకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇంట్లో ఎవరూ లేకుండా వెళ్లిపోతే సొమ్మును జాగ్రత్త చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సాధారణ రోజుల కంటే ఇలాంటి సందర్భాల్లో అధికంగా దొంగతనాలు జరుగుతాయని తెలిపారు. దొంగలు నిఘా పెట్టి నగదు, బంగారు నగలు ఎత్తుకెళ్తారని హెచ్చరించారు. ఇంటికి తాళాలు వేసి ఊరు వెళ్లాల్సి వస్తే తగిన ఏర్పాట్లు చేసుకున్న తర్వాతే వెళ్లాలని చెప్పారు. లేదంటే తిరిగి వచ్చే లోపు దోపిడీకి గురయ్యే అవకాశం ఉందని, విలువైన వస్తువులు ఉంటాయో లేదో గ్యారెంటీ ఉండదని చెప్పారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీసులు పలు కీలక సూచనలు చేశారు.

**ముఖ్య సూచనలు..**

"దసరా పండగ సెలవులకు ఊరు వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలి. లేదంటే ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలి. సెలవుల్లో బయటకు వెళ్తున్నప్పుడు సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సార్ ఏర్పాటు చేసుకోవడం మంచిది. మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉన్న తాళాలు అమర్చుకోవడం ఉత్తమం. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలి. కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. లేకుంటే డయల్ 100కు ఫోన్ చేయాలి. వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోవాలి. ద్విచక్రవాహనాలకు తాళాలు వేయడం మర్చిపోవద్దు. వీలైతే చక్రాలను ఇనుప గొలుసుతో లాక్ వేయడం మంచిది. నమ్మకమైన వాచ్‌మెన్లను మాత్రమే సెక్యూరిటీ గార్డులుగా నియమించుకోవాలి. ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో చూసుకుంటూ ఉండాలి. మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్తా చెదారం, వార్తా పత్రికలు, పాలప్యాకెట్లు లేకుండా చూసుకోవాలి. ఎందుకంటే అవి ఉంటే మీరు ఇంట్లో లేరనే సమాచారం దొంగలకు తెలిసిపోతుంది. వాటినీ గమనించి దుండగులు దోపిడీకి పాల్పడుతుంటారు. మెయిన్ డోర్‌కి తాళం కప్ప వేసినప్పటికీ అది కనిపించకుండా కర్టెన్స్‌తో కవర్ చేయాలి. బయటకు వెళ్లేటప్పుడు ఇంటి లోపల, బయట కొన్ని లైట్లు వేసి ఉంటే మంచిది. అలా చేస్తే ఇంట్లో మనుషులు ఉన్నారనుకుని దొంగలు రాకుండా ఉంటారు. ఇంటి చుట్టుపక్కల నమ్మకమైన ఇరుగు పొరుగు వారిని మీ ఇంటి గమనిస్తూ ఉండమని చెప్పడం మంచిది. మీ ఇంటికి వచ్చే, వెళ్లేదారులు, ఇంటి లోపల సీసీ కెమెరాలు అమర్చుకుని డీవీఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశంలో పెట్టుకోవాలి. అల్మరా, కబోర్డ్స్‌కు సంబంధించిన తాళాలు కామన్ ఏరియాలైన చెప్పుల స్టాండ్, పరుపులు, దిండ్ల కింద, అల్మరాపైన, డ్రెస్సింగ్ టేబుల్‌లో ఉంచకుండా సీక్రెట్ ఏరియాలో దాయాలి. బంగారు ఆభరణాలు వేసుకుని ఫంక్షన్లకు వెళ్లేటప్పుడు జాగ్రతలు తీసుకోవాలి. సోషల్ మీడియాలో మీరు బయటికి వెళ్లే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడం మంచిది కాదు. అలా చేస్తే ఇంట్లో లేరన్న విషయం తెలిసిపోయి దొంగలు పడే అవకాశం ఉంటుంది. కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలు నిర్వహించుకోవాలి. ఎవరిమీదైనా అనుమానం వస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 100, సైబరాబాద్ పోలీస్ కంట్రోల్ రూమ్ 9490617100 లేదా వాట్సాప్ నంబర్ 9490617444కు ఫోన్ చేయండి" అని పోలీసులు సూచించారు.